R.No.M.3152 Estd. 1930

# జమీన్ రైతు

| సంపుటం 15<br>సంచిక 38 | శుక్రవారం 22—9—44 నెల్లూరు. | వెల<br>0—1—6. |
|---|---|---|

## లోకాభిరామాయణం

—చుండి జగన్నాథం.—

మతం వేరైతేను యేమోయ్।
మనసులొకటై మనుషులుంటే
జాతియన్నది లేచిపెరిగి
లోకమున రాణించునోయ్।

'పాకిస్తానులో ముస్లిం మతాధికారయుత ప్రభుత్వం theocracy సాగడానికి వీలులేదు. అది ప్రజాప్రభుత్వమై సోషలిస్టుధోరణిలో నడువవలెను. అక్కడ మళ్లీ పేదలు హిందువులు, ముస్లిములు జనసామాన్యమంతా ఒకటవుతారు. వెనకచూపు లాభంలేదు' —ప్రొఫెసర్ మహమ్మద్ హబీబ్, 'డాన్'—జిన్నాపత్రిక.

ప్రజలకు కడుపునిండా తిండి, కట్టబట్ట, వండ నిల్లు సమకూర్చవలసి వచ్చేటప్పటికి ఎవరికైనాసరే గత్యంతరంలేదు. అదీ సంగతి।

• • •

ఇంతకూ గాంధీజిన్నాలు చర్చించే అంశములు ఏమైవుంటవి? ప్లెబిసైట్ ? కాదు. ప్లెబిసైట్ తీసుకునేముందు భావిభారతభంగస్వరూపం వారికి తెలియ జేయవలెగదా? కనక దేశానికి అరిష్టం కానిరీతిని ఖండింపు జరిగేదెట్లా? కలకత్తాలేవు నేంచేస్తాం? ఇది హిందూస్తానులోకొస్తుందే? నిఖిల అజాద్ పంజాబ్ విధానంమాటేమిటి?

ఒక సూచన: బెంగాల్ అంతా ఒక ప్రభుత్వం క్రిందే వుంటుంది. పశ్చిమబంగాళంలోని నాల్గుమండలముల హిందువులను మంచిచేసుకొని అంతా ఒకటిగా వుండడం మంచిది. అంత మంచిగా పోయేటట్లయితే ఈవరకెప్పుడో ఈ సమస్యలన్నీ పరిష్కారం కాకపోయినవి? దేవా, ఈదేశాన్ని (లేకఖండాన్ని) ఎటు ఖండించినా ఉభయులకు ఇబ్బందే. ముఖ్యంగా విడాకులకై ఉత్సహించేవారికి. ఆధునిక యుగంలో అభివృద్ధికి మర్మాలు. మానె, బొగ్గు, ఇనుము, కలప, పాకిస్తానులో వీటికి కరువు. ఇప్పటి పారిశ్రామికాభివృద్ధి హిందూస్థాన నగరాల్లోనే.

ఐతే సాయిబులకు ఇంత పిచ్చి యెందుకని అంటారేమో? పచ్చిరేవులవల్ల లాభంపొందుతూ వచ్చిన బెల్జియం కాతలిక్కులు, హాలండ్ ప్రొటెస్టెంట్లతో కలియమని ఎందుకు విడిపోయి నష్టపడ్డారు; స్వీడన్‌తో తెగతెంపులు చేసుకున్న నార్వే క్రమపడలేదా? అట్లని మన జాతీయతను ఆవి భంగపరచుకుంటవా? నష్టమో, లాభమో 'స్వధర్మే నిధనంశ్రేయః పరధర్మో భయావహః'

• • •

హిందూమతం గొప్ప సహనబుద్ధికల్గిన మతం అంటాడు జార్జి బెర్నార్డ్‌షా. కాదు బెర్నార్డ్‌షా లేక జి. బి. యస్.

వివేకానందస్వామి అన్నట్లు మనమతం కుంపట్లో దూరకుండా వుండివుంటే, మన మతమేగాదు మనమూ చాల గొప్పవాండ్లం ఐవుండేవాండ్లం। మన తత్వవిచారపు గొప్పతనంచూచి ఓర్వలేక ఎవరైనా వద్దిపెట్టారా? మనకైనందిన జీవనంలోని మూఢాతి మూఢమైన వ్యావహారికం ఎక్కడనుంచి వచ్చింది?

• • •

ఇటలీలో మిత్రమండలి సైనికాధికార్లు పటుసంరక్షణకై పూనుకుంటున్నారట. బాగానేవుంది, ఇక్కడ భక్షణ. అక్కడ రక్షణ. ఈ తారతమ్యం అసహజం కాదు. పశ్చిమతిండి తిండికే దొంకపోతే, వాడేం కూడ పడతాడు? పున్న పతుగణం ఒక సంజాయిషైనా సరిగా రాకపోయె. పరేంజేయమంటారు? తిండి వల్లనే మనిషి బ్రతకడు అని ఏసుక్రీస్తు చెప్పింది నిజమే. కాని తిండి తినకపోతే బ్రతుకేలేదే? ఈ ధర్మసంకటాలు గమనించకుండా విమర్శకులు ఏవేవో సూచనలు చేస్తూవుంటారు. ఇంత ఇబ్బంది లోకూడా పశుసంరక్షణకై పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరింది. మొన్ననే సర్క్యులర్ వెళ్లింది.

• • •

పోలండ్ గతేమిటి? బ్రిటన్, అమెరికా లేక రష్యా కీలుబొమ్మల ప్రభుత్వాలేనా లేక పోలాండులోని సర్వసత్తాక ప్రజాప్రభుత్వం గద్దెయెక్కే మార్గం యేమైనావుందా? పోలండ్‌విముక్తి జరిగింది, సరే దాని స్వాతంత్ర్యమేదీ? అని మనసీ ప్రశ్నిస్తున్నారు.

—




— వేదం విశ్వనాథం బి. ఎ. బి. ఎల్.

### పశ్చిమ యూరోపు రంగము.

ఈ వారమునందు విశేషమేమనగా మిత్ర వైమానికదళములు హాలెండుదేశమునందు విమానముల నుండియు, గ్లైడరులనుండియు దిగినవి. టిల్బర్గ్ అండోవర్. నిమ్వెగన్ యను మూడు ప్రదేశములందు మిత్రసైన్యములు గగనమునుండి దిగినవని తెలియుచున్నది. టిల్బర్గు: హాలెండు బెల్జియము సరిహద్దునకు 6 మైళ్ల దూరమున రాటర్డామను నగరమునకు 40 మైళ్ల ఆగ్నేయముగనున్నది. ఇచ్చట రైలు మార్గముకూడనున్నది. అండోవర్ టిల్బర్గునకు వాయవ్యమున 20 మైళ్ల దూరమునను, జర్మను హాలెండు సరిహద్దునకు పడమర 20 మైళ్ల దూరమునను యున్నది. ఇది యస్కాటు కాలువనుండి సుమారు 7 మైళ్ల దవ్వుననున్నది. నిమ్వెగన్ రైన్ నదీతీరమున జర్మని, హాలండు సరిహద్దునకు 3 మైళ్ల దూరముననున్నది. ఇచ్చట రైనునది దాటుటకు అనుకూలముగనున్నది. స్విట్జర్లండు సరిహద్దు నుండి హాలండు జర్మని సరిహద్దు నుత్తర సముద్ర తీరమువరకు సుమారు 500 మైళ్ల పొడవున మిత్రసైన్యములు యుద్ధరంగము నేర్పరచిరి. ఉత్తరమున హాలెండున మాస్‌ట్రిక్ట్ వద్ద యూపెన్ ప్రదేశము యుద్ధము, ఆచెన్ ప్రాంతము రోగ్లెన్ అడవియొద్దను, మాస్ట్రిక్టుపట్టణము సమీపమునను, తీవ్రముగ పోట్లాటజరుగుచున్నది. బెల్జియమునందు యస్కాటుకాలువ ప్రదేశమునను, మోసెలనది (ఇది వెంకటగిరి యస్టేటు హెడిలి డివిజనులో వెత్తెరు నేలను గూడ తడపలేని మోసెలనదిగాదు) ప్రాంతమునను, పెద్ద ముఖద్వారమునను, లక్సెంబర్గు తూర్పున సార్ ప్రదేశమునను, మోసెలినదీతీరమునను, ఘోరయుద్ధము జరుగుచున్నది. ఫ్రాన్సు పడమర బోలోను, కలే, డన్కర్క్, కేపుగ్రిస్‌నెజ్ ప్రదేశములందును మిత్రసైన్యము ఆతిభయంకరముగదాడి చేయుచున్నారు. ఫ్రాన్సు ఈశాన్యమున యెపినాల్, నాన్సీయను పట్టణములను మిత్రసైన్యము లాక్రమించినవని, నాన్సీపట్టణము మోసెలినది తీరమున నున్నందున ఇది మిత్రసైన్యముల స్వాధీనమగుట వల్ల మోసెలినది ప్రాంతమున శత్రుప్రతిఘటన సన్నగిల్లుచున్నదని తెలియుచున్నది. బెల్ఫర్టుగండియొద్ద గొప్ప సంఘర్షణ జరుగుచునేయున్నది.

మిత్రసైన్యము లింపుమించుగా 500 లమైళ్ల పొడవున సీగ్ఫ్రీడు ప్రాకారమును పడగొట్ట యత్నమందున్నారు. కావున దీనివిషయము కొంత మనకు తెలియవలసిన అవశ్యకమున్నది. 1936 సంబలో హిట్లరు రైనుభూమి దండయాత్ర ముగిసినవెనుక జర్మను దేశరక్షణార్థము పడమరప్రక్క సీగ్ఫ్రీడు రక్షణప్రాకారమును నిర్మించినాడు. దీనిని జనరల్ టాట్ కట్టించినాడు. ఇచ్చట 1937వ సంవత్సరము నుండి నేటివరకుకూడ రక్షణ కట్టడములు కట్టుచునే యున్నారు. ఇదిస్విట్జర్లండు సరిహద్దునుండి ఫ్రాన్సు లక్సెంబర్గు, బెల్జియము, హాలండు సరిహద్దులకు తూర్పున నుత్తర సముద్రతీరమువరకు నిర్మితమై యున్నది. మొదటి వరుస టాంకి నిరోధక కూపము లున్న, రెండవవరుస ముళ్లతీగెల కంచెలున్నవి. దానికి వెనుక సిమెంటుతోను ఇనుముతోను వేల కొలది దుర్గములు. బురుజులు చాల దట్టముగా కట్టబడియున్నవి. వీనియందు బయట విషయములు తెలియుటకు దూరదర్శినీయంత్రములు (పెరిస్కోపులు) అమర్చబడియున్నవి. ఇటువంటి దుర్గముల శ్రేణులు వరుసగా నొకటివెనుక నొకటి మూడున్నవి. లక్షల కొలది దుర్గములున్న వానికి రహదారులు భూమి గర్భమునను నిర్మించియున్నవి. వీనియందు లక్షల కొలది పెద్ద ఫిరంగులును మరతుపాకులును అమర్చియున్నవి. ఈ సీగ్ఫ్రీడు రక్షణకట్టడములు సుమారు 500 ల మైళ్లపొడవును 30 మైళ్ల వెడల్పును వ్యాపించి యున్నవి. 1939 వ సంవత్సరమున హిట్లరు సీగ్ఫ్రీడుప్రాకారమును ఛేదించుటకు మానవులకు శక్యముకాదని గర్వించిచెప్పినాడు. అయినను మిత్రవర్గయుద్ధయోధులందరుసీగ్ఫ్రీడుప్రాకారమును ఛేదించగలమని దృఢ నమ్మకముతోనున్నారు. ఆ సమయంగూడా సమీపించియున్నది।

### ఇటలీ

రిమినిప్రాంతమున కొరియానో, సావినో కొండలు మిత్రసైన్యము లాక్రమించినవి. మిత్ర సైన్యములు పెరసోలా యను వూరును పట్టుకొని పోవదిలోయవైపుకు తోసుకొనివెళ్లుచున్నవి. సాన్ మెరినో సరిహద్దువద్ద భయంకరముగా యుద్ధము జరుగుచున్నది. శత్రుప్రతిఘటనగూడా హెచ్చుతీవ్రత నొందియున్నది.

### రష్యా యుద్ధము.

రష్యాయందు సుమారు 600 మైళ్ల పొడవున నుత్తరమున బాల్టిక్ రాజ్యములనుండి నల్లసముద్ర తీరమున డాన్యూబునది ముఖద్వారమువరకు జర్మనులకును రష్యావారికిని యుద్ధము జరుగుచున్నది. లాట్వియా దేశమందలి ప్రష్యా తూర్పు సరిహద్దునను విస్టులా నదీతీరమున వార్సా ప్రాంతమందును, దక్షిణమున జకోస్లావాకియా సరిహద్దు సమీపమున కార్పాతో ప్రాంతమునను, రుమేనియా-హంగెరి సరిహద్దునందు ట్రాన్సిల్వేనియాయందును, పశ్చిమ బల్గేరియాయందును ఘోరసంగ్రామము జరుగుచున్నది. వార్సాకు 75 మైళ్ళ ఈశాన్యమునను, బియాలస్టాకునకు 60 మైళ్ళ పడమర నాటూనదీతీరమునందు లాఘ్జా యను ప్రదేశము రష్యనుల స్వాధీనమైనది.

### ఫిన్లండు.

ఫిన్లండు జర్మనుసైన్యములు యీనెల 15 తేది లోపుగా ఫిన్లండుభూమిని వదలిపోవలసినదని పెట్టిన గడువు దాటినది. అందువలన ఫిన్లాండువారికిని అప్పటినుండి జర్మనుసైన్యములకును యుద్ధపరిస్థితు లేర్పడినవని తెలియుచున్నది. ఫిన్లాండుకు చేరిన హాగ్లండను ద్వీపమునాక్రమింప జర్మనులు యత్నించిరనియు, తత్ఫలితము ఫిన్లండు సైన్యములు భంగపరచినవనియు అనధికారవార్త.

### రుమేనియా.

12 తేదిన మాస్కోయందు రుమేనియా నియామకులకును, మాస్కో ప్రభుత్వమునకును అమెరికా, ఇంగ్లండు ప్రతినిధుల సమక్షమున సంధిపత్రము చేవ్రాలయినది. ఈ సంధిపత్రమునందు 17 షరత్తులున్నవి. సారాంశము రుమేనియాను రష్యా పాలనమునకు అంగీకరించినది. రుమేనియా సైన్యములు కనీసము 12 డివిజనులైనా రష్యానాయకుల అధికారమున రష్యాప్రక్కన జర్మనీతో యుద్ధము జరుపవలసినది. రుమేనియా భూమియందుండు రవాణాసాధనములు, యుద్ధసామగ్రులు, మందుగొట్లు, ఫిరంగులు తుపాకులు యావత్తు రష్యనుల కిచ్చివేయవలసినది. రైలుబండ్లు, మోటారులారీలు, మోటారుకార్లు, రైలుమార్గములు, రుమేనియా స్వాధీనమునందుండు యుద్ధనావలు, వర్తకనావలు, విమానములు సర్వము రష్యాకిచ్చివేయవలసినది. యుద్ధనావలు, విమానములు వాని ఆయుధములు సక్రమముగ పనిచేయు స్థితిన రష్యాకీయవలసినది. రుమేనియాయందుండు విలువగల నగలు, బంగారు, వెండి, వజ్ర వైడూర్యమణులును ధనమును, సర్వమును రష్యావారికీయవలసినది. తంతి, టెలిఫోను, టపాలు, రేడియో, వార్తాపత్రికలు ఇతర వార్తాసంచికలు వగైరాలన్నియు రష్యా స్వాధీనముచేయవలసినది. తరువాత రష్యా వీనిని స్వంతముగా నడుపును. పారిశ్రామిక కర్మాగారములు ముద్రాలయములన్నియు రష్యాకిచ్చివేయవలసినది. ఇందులో ముఖ్యముగా గమనింపవలసిన విషయమేమన పైచెప్పినవి రాష్ట్రమున కుండునవేగాక వ్యక్తిగతమైనవానినిగూడ రష్యాకిచ్చివేయవలసినది. రష్యాకు జరిగిన యుద్ధనష్టపరిహారమునకుగా 30 కోట్ల అమెరికను డాలర్లు రుమేనియా రష్యా ప్రభుత్వమునకు 6 సంవత్సరముల కాలములో చెల్లింపవలసినది. రుమేనియాయందు రష్యనులు చెప్పిన రీతిన ప్రభుత్వము జరుపవలసినది.

### యుగోస్లావియా

యుగోస్లావియాయందు రష్యను సైన్యములు ప్రవేశమైనవి. ఇచ్చట దేశవిముక్తికై పోరాడుచుండు మార్షల్ టిటోగారి సైన్యములును రష్యాసైన్యములును కలుసుకున్నవని వార్త, మార్షల్ టిటో రష్యా కనుకూలుడు. ఇటలీ ప్రక్కనుండు ఏడ్రియాటిక్ సముద్రము యుగోస్లోవియాకు పడమరనున్నది. యుగోస్లావియా ఏడ్రియాటిక్ తీరమును డల్మాటియన్ కోస్తాయని చెప్పుదురు. ఈ డల్మాటియనుకోస్తా సమీపమున జర్మనాక్రమణయందుండిన కోర్కులం హ్వార్. బ్రాక్. అను మూడుద్వీపములను మార్షల్ టిటో సైన్యములు స్వాధీనము చేసికొనినవి.

### బల్గేరియా. గ్రీసురంగములు.

బల్గేరియా రాజధానిపట్టణమైన సోఫియా నగరమును రష్యా సైన్యములాక్రమించినవి. బల్గేరియా నుండి రష్యనుసైన్యము రొడోపి కొండలుదాటి గ్రీసుదేశమున త్రేస్ యను ప్రదేశమున చొరబడినవి.

తూర్పుఆసియారంగం:

### చీనా

చీనాయందు జపానుసైన్యములు క్వాంగ్సి రాష్ట్రమునకు ముఖ్యపట్టణమగు క్వెలిన్ పట్టణము వైపునకు ముందుకు తోసికొనివెళ్లుచున్నవి. బర్మా సరిహద్దునమీపమున టెంగుచంగు, లంగులింగను రెండుప్రదేశములను చీనాసైన్యము లాక్రమించినవి. టెంగుచంగను యూరు సాల్వీనానదీతీరమున బర్మారోడ్డున కిరువదిమైళ్ళ పడమరనున్నది. లంగులింగు సాల్వీనునదికి పడమర 25 మైళ్ళదూరముననున్నది. ఈ రెండును చీనాస్వాధీనమైనందున నుత్తరబర్మారోడ్డు జపానువారినుండి విడుదలయై ఇపుడు యిండియానుండి చీనాదేశమునకు రాకపోకలకు వీలయినది. ఇక ఇండియానుండి చీనాకు సామగ్రులుపంపు టకవకాశము కల్గినది.

### బర్మా

ఉత్తరబర్మాయందు టెంగుచంగునుండి మియిట్కియినాకువచ్చు దారి చీనావారిస్వాధీనమైనది. ఇంఫాల్ సైన్యముల మనిపూరు నదిమీదనుండు వంతెనలను పట్టుకొనినవి. అరకాన్ ప్రాంతమున మిత్రసైన్యములు ఒకకొండప్రదేశము నాక్రమించినవి.

### పసిఫిక్ రంగము

కారొలైను ద్వీపసమూహమునకు చేరిన పలావు

—కాలవ 8.వ పేజీలో.

# రాయిగారి రాజకీయాలు

— మైనేని రామకోటయ్య, బి. ఏ.

అంతర్జాతీయ విఖ్యాతిగడించిన యం. యన్. రాయిగారు అత్యంత ప్రతిభావంతుడనుటకు సందియములేదు. ప్రథమ ప్రపంచ సంగ్రామసమయంలో, చిన్నవయస్కుడయ్యు విప్లవకారుడై, అత్యంత సాహసంతో భారతదేశమునుండి తప్పించుకొని పారిపోయి మెక్సికో, రష్యా మొదలైన దేశములందలి విప్లవోద్యమాలలో పాల్గొనిన శ్రీ మానవేంద్రనాథరాయి జీవితచరిత్రము కడు అద్భుతమైనది. ఈయన భారతదేశమునకు తిరిగివచ్చినపిమ్మట ప్రభుత్వముచే బందీకృతుడై షుమారు 6 సంవత్సరములు కారాగార జీవితమునుగడపి తిరిగి రాజకీయాలలో ప్రవేశించారు. రష్యాలో లెనిన్, స్టాలిన్, ట్రాట్స్కీవంటి సుప్రసిద్ధులతోకలిసి పనిచేశారు. అపారమైన విప్లవానుభవం సంపాదించారు. తత్త్వశాస్త్రం, అర్థశాస్త్రం, రాజకీయ శాస్త్రములందు నిష్ణాతుడనియే చెప్పవచ్చును. ప్రతి విషయాన్నిగూర్చి సువిశదంగా, లోతుగా ఆలోచించగలవాడు. ఆయన మేధస్సుకు ఎవరైనను నమోవాకము లర్పించవలసినదే. అయినను నేడాయన భారత రాజకీయములందు వహించుచున్న పాత్ర కడు విలక్షణముగనున్నది. కాంగ్రెసుమొదలు, గాంధీజీ మొదలు ఆయనకు సద్భావములేదు. ప్రస్తుత యుద్ధారంభమునుండి (అనగా 1939 సెప్టెంబరు 1 నుండి) ఆయన అవలంభించిన వైఖరి జాతీయవాదులైన దేశభక్తులకు రుచించినదిగాలేక దేశక్షేమ భంగకరంగావుంది.

1939 వ సెప్టెంబరులో యీయుద్ధము ప్రారంభమైననాడే యం. యన్. రాయిగారీయుద్ధాన్ని ఫాసిస్టు వ్యతిరేక యుద్ధమన్నారు. కాంగ్రెసు, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మొదలైన రాజకీయ పక్షములన్నియు నీయుద్ధమును సామ్రాజ్యవాదయుద్ధముగా ప్రకటించినవి. భారతదేశముమొదల బ్రిటిషు ప్రభుత్వాశయాలను సత్వరంగా ప్రకటించవలసినదని కాంగ్రెసు కోరినది. ప్రజాప్రాతినిధ్యం వహించే కేంద్రశాసనసభనుగాని, రాష్ట్ర శాసనసభలనుగాని సంప్రదించకుండా భారతదేశాన్ని యుద్ధంలోకి దింపినందులకు కాంగ్రెసు తీవ్రమైన అసంతృప్తిని ప్రకటించింది. కాంగ్రెసు మంత్రులను రాజీనామాలివ్వవలసినదని ఆజ్ఞాపించినది. కాంగ్రెసు ఫాసిజమునకు విరోధి. ఫాసిస్టు రాజ్యాల ఓటమిని, మిత్రరాజ్యాల విజయాన్ని కాంగ్రెసు కాంక్షించును. గాంధిజీకూడా మిత్రమండలికే తన నైతికబలాన్నిచ్చినాన్నారు. అయినప్పటికీ, భారతదేశ స్వాతంత్ర్యాశయం అంగీకరింపబడి అమలులోకివచ్చినప్పుడే కాంగ్రెసు యుద్ధప్రయత్నాలకు సంపూర్ణముగా సహకారము చేయగలదు. కాంగ్రెసు సోషలిస్టులుకూడా స్వల్ప విభేదములతో కాంగ్రెసువిధానమునేఅంగీకరించియున్నారు. కమ్యూనిస్టులు తమయుద్ధవ్యతిరేకతను తీవ్రంగా ప్రదర్శిస్తూ "under ground" అయ్యారు. వారు రహస్యంగా ప్రచురించి పంచిపెట్టిన కరపత్రములందు విప్లవోద్యమానికి తరుణమిదేనని స్పష్టముగా వ్రాశారు. జాతీయైక్యతకై పెనగులాడు గాంధీజీ, కాంగ్రెసుల మితవాదధోరణి అవలంబించినవనియు, కాంగ్రెసు సోషలిస్టులుకూడా తమ వ్యక్తిత్వమును మంటగలిపినారనియు వారు విమర్శించారు. రాయి, ఆయన అనుచరులు పూర్తిగా సామ్రాజ్యవాదంతో చేతులు కలిపారనికూడా వారు వ్రాశారు. చివరకు వారి పార్టీనుండి విడిపోయి బోల్షివిక్ పార్టీని స్థాపించిన వక్తు మజుందారునుగూడా "renegade"అని వారు నిందించారు. "యుద్ధము: వివిధపార్టీల స్వరూపము" అనే కరపత్రములో వారీవిషయాలన్నీ విశదంగా వ్రాశారు. లెనిన్ చెప్పినట్లుగా యీ "సామ్రాజ్యవాదయుద్ధాన్ని" స్వాతంత్ర్యసాధనకై ఉపయోగించుకోవాలని వారు ప్రకటించారు. "కూలి రైతుసోదరులంతా శూలమవ్వాలి. శూలమై ప్రభుత్వాన్ని కూలద్రోయాలి" అని వారారోజులలో రహస్యంగా గోడలకెత్తి పాడుకుండేవారు, కాంగ్రెసు ప్రారంభించిన వ్యక్తిసత్యాగ్రహాన్నికూడా వారెదిరించారు. జర్మనీ-రష్యాయుద్ధారంభంతో వారు తమ వైఖరిని మార్చుకొన్నసంగతి లోకవిదితం.

యం. యన్. రాయిగారుమాత్రము యుద్ధారంభమునుండియు ఒకే వైఖరి నవలంబించియున్నారు. ఫాసిజమనేది మానవ నాగరికతకు పేరుపురుగు; మానవజాతిని మధ్యయుగాల అజ్ఞానాంధకారంలోనూ దాస్యంలోనూ పడవేస్తుంది. పెట్టుబడిదారి విధానం అంత్యదశలో సైనిక నియంతృత్వమును చేపట్టి నిరాకృత్యం చేస్తుంది. ఆధునిక విజ్ఞానశాస్త్రం హేతువాదాన్ని పురస్కరించుకొని ప్రయోగ పరిశీలనతో అవిష్కరించిన అమూల్యసత్యాలు, మానవకోటికి చేసిన మంచిని ఫాసిజం ధ్వంసంచేస్తుంది. పురోగమిస్తున్న మానవనాగరికతను అది కొన్ని శతాబ్దములు వెనుకకు నెట్టివేస్తుంది. జర్మనీ (ఇటలీ జపానుల తర్వాత) ఫాసిస్టురాజ్యాలు. వాటిని ప్రతిఘటించే ఇంగ్లండు, ఫ్రాంసులు (తర్వాత అమెరికా రష్యాలు) ప్రజాస్వామికరాజ్యాలు. సామ్రాజ్యదేశాలుగదా అని కొందరు వ్యత్యించవచ్చు. తప్పక, అలోచిస్తే "Imperialism" (సామ్రాజ్యవాదము) "ఫాసిజం"కన్న మెరుగు. ఇంగ్లండు, ఫ్రాన్సులందు Parliamentary democracy(పార్లమెంటరీ ప్రజాస్వామికము) ఉన్నది. కొంతవరకు పౌరసత్వపుహక్కులు, సభా స్వాతంత్ర్యము, పత్రికా స్వాతంత్ర్యములుంటయి. ఫాసిస్టుదేశాలలో యివికూడా వుండవు. దైవాంశసంభూతుడనని విర్రవీగే ఒకవ్యక్తి, అతని కనుసన్నలలో మెలిగే బృందము యొక్క అధీనంలోవుంటుంది. ఆ దేశీయుం ప్రతుకంతా ఫాసిజంకన్న ఇంపీరియలిజమే అభ్యుదయకర (Progressive) మైనది.

అసలీయుద్ధం యాదృచ్ఛికమైనది (accidental) దీనిని సామ్రాజ్యవాద యుద్ధమనడం, అంతర్జాతీయ రాజకీయ పరిజ్ఞాన శూన్యతా ప్రదర్శనం. జర్మనీ సామ్రాజ్యవాద దేశంకాదు. సామ్రాజ్యవాదము (Imperialism) "పెట్టుబడిదారి విధానము" (Capitalism) యొక్క ఉచ్ఛదశ "Finance Capital" (పెట్టుబడి) ఇతర దేశాం కెగుమతి చేసి ఆదేశాలను ఆర్థికంగా పీల్చుకతినే దేశమే సామ్రాజ్యవాద దేశమౌతుంది. జర్మనీకి "ఎగుమతి చేయడానికి ఉపయోగపడే అధనపు పెట్టుబడి" (Exportable surplus Capital) లేదు. కనుక అది సామ్రాజ్యవాదదేశము కాదు. అందువల్ల యీ యుద్ధం సామ్రాజ్యవాద యుద్ధంకాదు. ఉభయ పక్షాలు (మిత్రమండలి, శత్రుమండలి) యుద్ధం రాకుండా, దేనికొందామనే ప్రయత్నించినవి. పోలాండుప్రధాని ప్రత్యుత్తరం కొంచెం ఆలస్యం అవడంచేతనే యీ సంగ్రామం సంఘటిల్లినది. ఇదమిత్థమని మనం నిర్ణయించలేని ఒకహఠాత్సంభవ యుద్ధం. ఈ యుద్ధంలో ఫాసిస్టు నాటమిని ప్రతిఘటిస్తున్న మిత్రమండలికి ప్రజానీకం అంతా దేశరతుగా సాయంచేయాలి. ఈయుద్ధము యెడల వ్యతిరేక వైఖరిగాని తాటస్థ్యమునుగాని అవలంబించువారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఫాసిజాన్ని ఆహ్వానించే వారగుచున్నారు. కాంగ్రెసువారు జాతీయవాదులగుటచేత వారి దృష్టి హ్రస్వదృష్టి. కమ్యూనిస్టులు మార్క్సు తత్వం జీర్ణంకాని పిల్లకాయలు. వీరి విధానాలు ఫాసిజానికే అనుకూలిస్తవి. ఈ సమయంలో ప్రభుత్వాన్ని ఒత్తిడి పెట్టడం చాలా అనుచితం, అవివేకం. యుద్ధానంతరం సామ్రాజ్యవాదం దానంత టదే కొన్ని చారిత్రక కారణాలవల్ల నశించిపోతుంది. గత యిర్వదిసంవత్సరాల చరిత్రను పరిశీలిస్తే పెట్టుబడిదారి వ్యవస్థ ప్రపంచంలోనే సన్నగిలుతోంది. క్రమంగా క్షీణించిపోతుంది. బ్రిటనులో కూడా యితర దేశాల కెగుమతి చేయబడే "Finance-capital గత యిరవై యేండ్లలోనూ క్రమంగా తగ్గుతున్నట్లు కన్పిస్తోంది. సామ్రాజ్య

—కొరవ 6-వ పేజీలో.

# యాలం!!

## కావలి డి॥ము॥ కోర్టులో

వారంటు యిలాకా

E. P. 227/43. O. S. 72/39.

వాది: వేలమూరి పేరారెడ్డి సాకిన్ బ్రాహ్మణక్రాక, తాలూకా కావలి.

ప్రతివాదులు: వింజం వెంకట బసవరామలింగేశ్వర చంద్రమౌళీ ప్రసాద్ పురఫ్ పెదబాబు వగైరాలు మైనర్లు అయినందున గార్డియన్ నాగళ్ల రాజగోపాలం.

యీక్రింది పట్టి దాఖలా ప్రతివాదుల కుటుంబం తాలూకు స్థిరాస్తిని 12—10—44 తేదిన కావలి కోర్టు యెదుట యాలంవేయబడును.

### ఆస్తి పట్టీ.

నెల్లూరు రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా కావలి సబ్‌రిజిష్టరులో చేరిన కావలితాలూకా బ్రాహ్మణక్రాక గ్రామంలో ప్రతివాదుల కుటుంబము తాలూకు నాయుడుచెరువు పారుదల కలిగిన (1) నె 171 రు పట్టాగల మాగాణి సర్వే నె 247 రు య 1.88 ల్లు శిస్తు రు 10—0—0 లు సర్కారుపాట రు. 800—0—0 (2) నె 171 పట్టా మాగాణి సర్వే నె 240 రు య. 1.82 ల్లు శిస్తు 9—11—0 లు సర్కారుపాట రు 1000. (3) డిటో గ్రామంలో నాయుడుచెరువు పారుదల కలిగిన నె 171 రు పట్టా మాగాణి సర్వే నె 235/1 య 0.78 ల్లు శిస్తు 4—2—0 లు గల భూమి సర్కారుపాట రు 300—0—0.

(4) నె 171 రు పట్టా మాగాణి సర్వే నె 230/1రు య 1.14 ల్లు శిస్తు రు 5—7—0 లు గల భూమి సర్కారుపాట రు 200—0—0.

(5) నె 171 రు పట్టా మాగాణి సర్వే నె 241/3 య 1.1 శిస్తు 4—13—0 లుగల భూమి సర్కారుపాట రు 200—0—0.

(6) నె 171రు పట్టామాగాణి సర్వే నె 1982/1-సి య 1.0 శిస్తు 3—0—0లు సర్కారుపాట 100-0-0 లు

(7) డిటో గ్రామంలో పేరవనాయుడుచెరువు పారుదలగల తీరవ జాస్తి నె 138 పట్టా మాగాణి సర్వే 205 రు య 10-55 శిస్తు రు 8—9—0 సర్వే నె 202 య 7-42 శిస్తు 10—3—0 కుల్లు 17-97 ల్లు శిస్తు రు 18—12—0 గల భూమిలో మధ్యపంపు య 2-72 హద్దులు తూర్పు వొంక దక్షిణం వింజం వెంకటసుబ్బమ్మ వగయిరాల మాగాణి: పడమర కాలువ ఉత్తరం వింజం చెంచయ్యనాయుడు భూమి సర్కారుపాట రు 600—0—0

(8) నె 138 రు పట్టా తీరవ జాస్తి మాగాణి సర్వే 1907 ఎ య 24-23 ల్లు శిస్తు 19-12-0 లుగల భూమిలో ప్రతివాదుల కుటుంబముకు హక్కుగల య 1.92 హద్దులు తూర్పు రోడ్డు దక్షిణం వింజం చెంచయ్యనాయుడు భూమి, పడమర వంకేరు తిరుమలకొండారెడ్డి భూమి, ఉత్తరం వంటకాలువ ఈ హద్దులలోని భూమి సర్కారుపాట రు 200—0—0.

(9) డిటో తీరవజాస్తి మాగాణి సర్వే 1904-సి య 5-51 ల్లు శిస్తు 7—9—0 లు గల భూమిలో ప్రతివాదుల కుటుంబముకు హక్కు అనుభవముగల ఉత్తరము య 2-11 ల్లుకు హద్దులు తూర్పు రోడ్డు దక్షిణం వేలమూరి చిన వీరారెడ్డి వగైరాల భూమి, పడమర ఉత్తరంచెరువుకట్ట యీహద్దులలోని మెట్ట భూమి సర్కారుపాట రు 200—0—0

(10) డిటో గ్రామంలో అనమకొండపాలెం చెరువు పారుదల కలిగిన నె 476 రు పట్టా మాగాణి సర్వే నె 705 య 4.14 ల్లు శిస్తు 24—0—0 లు గల భూమిలో తూర్పు పంపు య 2.7 ల్లుకు హద్దులు తూర్పు ఉత్తరం మూలం వెంకారెడ్డిభూమి దక్షిణం పడమర కాలువలు యీ హద్దులలోని మెట్టభూమి పాట రు 200—0—0

(11) డిటో నె 120 రు పట్టాగల మాగాణి సర్వే 1294 రు య 4-04 ల్లు శిస్తు రు 30—0—0 లుగల భూమిలో ఉత్తరం పంపు య 3.54 ల్లుగల భూమికి హద్దులు. తూర్పుకాలువ పడమర అన్నవరం భద్రయ్యభూమి. ఉత్తరం దేవరపల్లి కొండారెడ్డి భూమి. దక్షిణం పూలమాల కొండయ్య భూమి ఈ హద్దులలోని మెట్టభూమి సర్కారుపాట రు 1000 లు

(12) డిటో గ్రామంలో ప్రతివాదుల కుటుంబము తాలూకు 171 పట్టా మెట్ట సర్వే నె 48 రు య 5.52 ల్లు శిస్తు 7—9—0 లు గల భూమి సర్కారుపాట రు 200—0—0.

(13) నె 171 రు పట్టా మెట్ట సర్వే 38 రు య 6.46 శిస్తు 12—8—0 లుగల భూమి సర్కారుపాట రు 200—0—0

(14) నెం 171 పట్టా మెట్టసర్వేనెం 26 య8-08 శిస్తు 9—10— లు గల భూమి సర్కారుపాట రు 200—0—0

(15) నె 171 రు పట్టా మెట్ట సర్వే నె 27 రు య 5-2 ల్లు శిస్తు 6—14—0 లు భూమి సర్కారుపాట 180—0—0.

(16) నె 171 పట్టా మెట్ట సర్వే 130/1-1 య. 1.81 శిస్తు 2-8-0 లు గల భూమి సర్కారుపాట రు 50-0-0 లు.

(17) డిటో గ్రామంలో 704 పట్టా మెట్ట సర్వే నెం 348/1 య 6.76 శిస్తు 13-2-0 లు గల భూమి డిటో సర్వే నె 348/1 య 14.39 శిస్తు 27-14-0 కుల్లు య 21.15 ల్లు ప్రతివాదుల కుటుంబముకు సమిష్టి హక్కుగల య 7.5 ల్లు పశువుల బీళ్ల సర్కారుపాట రు 200-0-0.

(18) నె 522 పట్టా మెట్ట—

| సర్వే నెం. | య. నెం. | శిస్తు. |
|---|---|---|
| 365/2 | 4—29 | 8- 5-0 |
| 356 | 8—3 | 15-11-0 |
| 365 | 5—76 | 11- 3-0 |
| 366 | 4.56 | 8-13-0 |
| 343 | 5—60 | 4- 0-0 |
| 344 | 3—90 | 7- 9-0 |
| 345 | 3—79 | 7- 6-0 |
| 340 | 26—47 | 5-15-0 |
| 388 | 4.65 | 6- 6-0 |

కుల్లు య 67—11 లో ప్రతివాదుల కుటుంబముకు సమిష్టిహక్కు గల 11-18 ల్లు నానా జాతివృక్షములు పాట రు 400-0-0.

(19) ప్రతివాదుల కుటుంబముతాలూకు 171 పట్టా మెట్ట—

| సర్వే నెం. | య. నెం. | శిస్తు. |
|---|---|---|
| 351/1 | 10—8 | 19- 8-0 |
| 355/1 | 6—37 | 12- 6-0 |
| 354 | 7.26 | 14- 1-0 |
| 353/1 | 3—29 | 6- 0-0 |

మొత్తం య 26—98 లో ప్రతివాది కుటుంబముతాలూకు సమిష్టిన హక్కుగల 13.49 యిందులోని తుమ్మచెట్లు సీడు సర్కారుపాట రు 500-0-0.

(20) నె 815 పట్టా సర్వే 357 రు య 22.4 ల్లు శిస్తు 42-11-0 లు గలభూమిలో సమిష్టిన హక్కుగల య 2.25 ల్లు పాట రు 150-0-0.

(21) డిటో గ్రామంలో నె 274 పట్టా మెట్ట సర్వే 204 య 6.68 ల్లు శిస్తు 9.2-0 యిందులో ప్రతివాదులకు సమిష్టిన హక్కుగల య 0.60 పలవృక్షములతో హక్కు సర్కారుపాట 30-0-0.

యం. వెంకటనారాయణయ్య,
వాది ప్లీడరు.


కాకర్ల కామాక్షయ్యగారి

## పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, దుర్వాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల వెల రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

# వ్యావసాయక సామ్యవాదమే గాంధీయిజం!

సాంఘిక విషయాలలోనూ, కర్మాగారములలో, వ్యవసాయ వృత్తిలో, రాజకీయ రంగంలో, సైన్యంలో, అన్నిరంగాలలోను రష్యాలో స్త్రీ, పురుష తారతమ్యం లేక సమానత్వం కల్గియున్నారు.

(కాని యిటీవల స్త్రీ, పురుష తారతమ్యమును స్టాలిన్ ప్రభుత్వం తిరిగి నూతనంగా తెచ్చి రష్యన్ ప్రజల నెత్తిన రుద్దింది; సహోద్యోగ యనం అవినీతికి దారి తీసిందని 25 సంవత్సరాల సోషలిజం అనుభవం తెల్పిందంటే, ఒక పార్టీ నియంతృత్వ విధానంలో యేదో ఒక గొప్ప లోపం వుందని తెల్పుతుంది. జర్మన్ నియంత వలె "ఆడదాని నిలయం వంటయిల్లే" అను సూత్రమును ఆచరించినట్లున్నది; విశృంఖలంగా సంతానోత్పత్తి చేయటమే స్త్రీ ధర్మం అను నాజీ సూత్రము నీనాడు స్టాలిన్ పాటించి, ఎక్కువమంది పిల్లల కనువారికి బిరుదములు యిస్తున్నారు. ఇదంతా చూస్తుంటే, ఒకవ్యక్తి లేక ఆరుపు ఆడ్లలోని పార్టీ నియంతృత్వము ఎట్లు పరిణమించునో అను భయము వేస్తున్నది. కావున్నే "ఎంతటి ప్రజ్ఞాశాలి అయినా ఒక్క మనిషి చేతులోనే అన్నిఅధికారాలు, ఒక జాతి జీవితమువుంచటం విపరీతపరిస్థితికి దారితీయవచ్చును." అని లూయీఫిషర్ 1933 లోనే రష్యన్ జీవితమును పది సంవత్సరాల క్రిందటనే గాంచియే హెచ్చరించాడు).

వెనుకటివలెగాక, దేశరక్షణ ఒక్క యుద్ధరంగంలోనేగాక పారిశ్రామికరంగంలోనూ, వుత్పత్తి రంగంలోనూగూడ మిళితమైవున్నది నవయుగంలో. కావుననే ఉత్పత్తిరంగంలోగూడా హుషారుగలిగి అధికోత్పత్తిదారులను వీరులుగా చిత్రించాడు స్టాలిన్. అదేవిధంగా వుత్పత్తిరంగంలో వీరపూజ మన దేశంలోనూ చేస్తున్నాము. నూలువడకు పోటీలు, చరకా ప్రదర్శనాలు యివన్నీ యేమి సూచించును? కష్టించి పనిచేయు శ్రామికునియందుగల యీహ్యభావమును పోగొట్టుటకు, శ్రామికునకు ఉచిత గౌరవస్థానం సంఘంలో చేకూర్చుటకు తోడ్పడును. అదిరంగా గాంధియిజంగూడ సోషలిజము సూత్రమగు 'శ్రామిక సంస్కరణ' నంగీకరించుచున్నది. గాంధీజీగూడ స్త్రీ పురుష అసమానత్వం అంతరించాలనియే అంటున్నారు;

స్వాతంత్ర్య సమరంలో తనకు స్త్రీలే నమ్మిన అనుచరులు అంటూ స్త్రీలను వీరాంగనలు చేసి, అబలలుకారు వారు సబలలు అనిపించ గల్గాడుగూడ.

సోషలిజం, గాంధీ యిజముల భావం ఒకటే అయినా, ఆచరణలో రెంటికి హస్తిమశకాంతరం; స్త్రీ, పురుష తారతమ్యం వుండకూడదని గాంధీజీ అంటున్నా విడాకులను గాంధీయిజం ప్రోత్సహించదు. ఏకపత్నీవ్రతము, పాతివ్రత్యముల పావిత్ర్యమును గాంధీయిజ ముగ్గడించుచునే యుండును. ఇది బలిష్ఠమైన ఆరోగ్యవంతమగు సంతానోత్పత్తికి ప్రజ్ఞావంతుల వుద్భవమునకు ఆరోగ్యదృష్ట్యా యీ రెండూ అత్యవసరం.

(యీనాడు స్టాలిన్ యిది గ్రహించగల్గాడో లేక హిట్లర్ అనుసరణకు యొగబడ్డాడో? భావి చరిత్రకారులే నేటియుద్ధంలో స్టాలిన్‌మైత్రినిబట్టి నిర్ణయించేస్తారు).

కనీస వేతనములు.

భారతదేశంలో కూలివానికి (యుద్ధానికిపూర్వమే) కనీసవేతనం దినం 1 కి 8 అణాలు వుండాలని గాంధీజీఅన్నారు. ఈమాట అనటంలో ఆయనే ప్రప్రథముడు. అనటమేగాక, తనమాటను ఆచరణలో పెట్టజూచుచున్నాడు. అఖిలభారత చరఖా సంఘం తన పరివారమునకు ఆవిధంగా కూలియివ్వాలని పట్టుబట్టాడు. దీనిని అంగీకరించకపోయేట్లయితే; 'చరఖా సంఘం' తనదుకాణం కట్టివేసుకోవచ్చు అని హెచ్చరించాడుగూడ. వుత్పత్తిదారులకు గౌరవకరమైన వేతనం లభించేధరలు పెట్టి కొనునట్లుగా, కొనుగోలుదారులకు బోధించాలని సూచించాడు.

గాంధీజీ చేసిన యీహితబోధను భారత ప్రభుత్వంగూడ పాటించాలి. తమక్రింద పనిచేయు వ్యవసాయ కూలీలకు అపాటి కూలి యిచ్చుటకు సంసిద్ధులు కావాలి. ఐతే రైతులు యీ అధికవేతనాన్ని యివ్వాలంటే, రైతులు వ్యవసాయ పంటలకు అధికధరలు కావాలని, సంఘశక్తి పెంపొందించుకుంటూ పోరాడాలి. వ్యవసాయపంటల అధిక ధరలు కొంటట్టగల్గినపుడే రైతులు యీఅదనపు భారమును మోయగలరు. వ్యవసాయ పంటలకు అధికధరలు లేకుండా, కూలి మాత్రమే పెంచేట్లయితే, రైతాంగశ్రేణిలో విచ్ఛిన్నం కల్గుతుంది. కావున్నే అధికవేతనాలు అధికధరలు అనురెండు నినాదములు కోడింపబడినాయి.

జాతీయ విప్లవ పంథా -3
మూలం: ఆచార్య రంగా
అనువాదం: కోటనాగ్.

విద్యావిషయం.

రష్యాలో 18 సంవత్సరాల వయసు వచ్చువరకు బాలబాలికలకు ఉచితంగా విద్యనేర్పబడుతుంది. సాంకేతిక విద్యగూడ నేర్పబడుచున్నది. మన వార్ధా విద్యావిధానము ఆశించేదిగూడ అదే; ఐతే రష్యాలో విద్యార్థులకు సాంకేతిక విద్య గరపుటలో పెద్ద యంత్రాలుగూడ ప్రయోగింపబడుచున్నాయి. యంత్రపరిశ్రమలు వున్నందున రష్యాలో "యంత్ర విద్య" గరపటం వీలైంది. కాని యిక్కడ మన దేశంలో యంత్రవిద్యకు అవకాశంలేదు కావున గృహ పరిశ్రమంలో శిక్షణ యివ్వటంతో బయలుదేరింది వార్ధా విద్యా విధానం సంఘంలో. ఎలాంటి మనుష్యులుండాలి అనే ప్రశ్నలోనూ గాంధీయిజం, సోషలిజము లొకటే. నిష్కల్మష హృదయంగల దృఢకాయులు కావాలంటాడు స్టాలిన్; గాంధీజీగూడ దృఢకాయులు, ఆరోగ్యవంతులు అగు విజ్ఞులుండాలంటాడు. అందే సంఘంపట్ల తన బాధ్యత తెలుసుగువారుగా ప్రతివారూ వుండాలన్నమాట.

దారిద్ర్యము

దారిద్ర్య సమస్య నిర్మూలించాలంటే సోషలిస్టు, జాతీయ పద్ధతుల సమ్మేళన వల్లనే జరగాలి. దేశం దేశంగా తీసుకుంటే ఇంగ్లండుకన్నా రష్యా పేద దేశమే. అయినప్పటికీ బ్రిటన్‌లో ధనాఢ్యులు, నిరుపేదలు అను తరగతుల తారతమ్యంవుంది. రైతులు, కూలీలమధ్యగూడ సమానత్వం లేదనియే తెలియుచున్నది. అయినప్పటికిన్నీ రష్యాలో నిరుద్యోగం నిర్మూలింపబడింది. ఆచెట్లుసాధ్యమైంది?

నిర్ణీత ఆర్థికవిధానం.

మూడు పంచవర్ష ప్రణాళికలద్వారా, ఆర్థిక విధానమును ఒకక్రమపద్ధతిపై నిర్ణీతరీతిన రష్యా అనుసరించింది. నిర్ణీత ఆర్థికవిధానావశ్యకత, ప్రయోజనములను మన జాతీయకాంగ్రెసుగూడ గుర్తించింది. కాబట్టే పండిత జవహరలాల్‌నెహ్రూ అధ్యక్షతన నేషనల్ ప్లానింగ్‌కమిటీ ఒకటి వుద్భవించింది. ఇలాంటి ప్లానింగ్‌కమిటీ ఒకటి అవసరమని గాంధీజీ చాలాకాలంనుండి ఆశించుచున్నారు. ఖద్దరు, గ్రామపరిశ్రమలు, వార్ధా విద్యావిధానము, హరిజన అభ్యుదయము—ఇవన్నీ ఒక్క తృటిలో వ్యాప్తిచెందే చిన్న విషయాలుకావు. ఎక్కువకాలంమీద, నిర్ణీతవిధానం వల్లనే అవి బహుళవ్యాప్తిచెందగలవు.

నిరుద్యోగ నిర్మూలన.

రష్యాలో పరిశ్రమలు, వ్యాపారం, వ్యవసాయము అన్నీ సంఘపరంచేసి ప్రతివానికి పనిచూపించి నిరుద్యోగము నిర్మూలించబడింది. భారతదేశంలో నిరుద్యోగనిర్మూలనకు గాంధీజీగూడ ఒకమార్గం సూచించాడు. అది—

(1) వ్యావసాయక ఆర్థికవిధానమునుమార్చరాదు.

(2) వ్యవసాయంలో సహకారపద్ధతులు ప్రవేశపెట్టాలి.

(3) గృహపరిశ్రమలు వ్యాపింపజేయాలి; సర్వసాధారణ కొనుగోలువస్తువులు ఒక కేంద్రంలోనే వుత్పత్తిచేసే బదులు బహుకేంద్రాలలో వుత్పత్తి కావాలి. (వుత్పత్తిలో సెంట్రలైజేషన్ వుండరాదు)

(4) పెద్ద పరిశ్రమలు, బ్యాంకులు, వగైరాలు వ్యక్తులపరంగాగాక సంఘపరంగావుండాలి.

(5) నిర్ణీత ఆర్థికవిధానం అవసరం. శారీరకంగా అలసట కలుగకుండా వుండుటకుగాను ఎంతవరకు యంత్రముల అవశ్యకత వుంటునో, అంతవరకు మాత్రమే యంత్రములను వుపయోగించాలి. అట్లని వగల స్త్రమానం పనివారు లెక్కలిరుగకొట్టుకోనవసరంలేదు. సాంకేతిక ప్రావీణ్యత, చేతియంత్రములు వగైరాద్వారా పనివారి పనితనం, ఆరోగ్యము చెడకుండానే కనీసావసరమగు పనిమాత్రమే యిస్తు విశ్రాంతిగూడ లభింపజేయవచ్చు.

---

## కనిగిరి డి. ము. కోర్టులో

అసలు నెం 382/1941

వాద్లు:— వాగిచర్ల రంగయ్య వగయిరా

ప్రతివాద్లు:— 1. పెరికె కాశిగాడు, 2. ఆ దావీదుగాడు, 3. ఆ యర్రవాడు,

ప్రతివాదుల తాలూకూ యీక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి తే 7—11—1944 ది సాయంత్రం 5 గంటలకు కనిగిరి కోర్టులో యాలం వేయబడును.

షెడ్యూలు

నెల్లూరు డి. కొదిరె సబ్ డి. లో చేరిన కంమూరల గ్రామంలో;

123 నెంబరు పట్టా కోరుమెట్ట సర్వే 142/1 రు (నెం 8 రు పట్టా దాఖలా దాకలవాని చేను తూర్పు తట్టు) య 2.32 ట్లు. శిస్తు 1—9—0 లు గల భూమికి హద్దులు. తూర్పు యేర్పుల యల్లమంది గాడు, వోచిగాడు, గార్లచేను. దక్షిణం: కందుల వెలిగొండదిచేను. పడమర: ఛాకల పిచ్చివాడిచేను. వుత్తరం: కందుల వెలిగొండదిచేను. యీ హద్దులలోని భూమి య 2—32 ట్లు సర్కారుపాట రు 100—0—0.

కె. రామనాథశర్మ.
వాదిప్లీడరు.

## కావలి డి. ము. కోర్టులో

స్మాలు 124/1944

వాది: చటవర్తి సుబ్బయ్య.

ప్రతివాదులు:
4. షేకు వుండావి.
5. సక్తినావి
6. మహాబూబి

యీనెంబరున వాది ప్రాంశిరి నోటునుబట్టి దావా చేసి యున్నాడు 4, 5, 6 ప్రతివాద్లుకు నోటీసు నిమిత్తం 9—10—44 దికి వాయిదావేయబడి వున్నది. గనుక ఆక్షేపణలు వున్నయెడల అదినం పగలు 11 గంటలకు కోర్టుకు హాజరు అయి తెలుపుకోవలసినది. లేనియెడల యక్స్‌పార్టీగా తీర్మానించబడునని యిందువల్ల తెలియపరచడమయినది.

కావలి 14—9—44

కె. చంద్రశేఖరం.
వాదిఅడ్వకేటు.



## డోంగ్రేగారి

బాలామృతము


బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.




## రాళ్లు బిగించిన చేతి గడియారాలు



సరియైన గంట చూపును, గట్టి మిషను, ఎక్కువ కాల మందును

సొగసైనమోడిరి 5 సం॥ పూచీ క్రోమియం కేసుది చేతిగడియారం రు 16/8 మేలుది రు 18/. లేడీస్సైజు రు 20/. రెక్టాంగులరు రు 26/- అన్నిటికంటె మేలుది రు 36/. రోల్డుగోల్డు 10 సం॥ గ్యారంటీ రు 48/- అన్నిటికంటే మేలు రు 62/- ఒక్కసారిగా రెండుగడియారాల ఆర్డరుకు 10 అణాలు పోస్టేజి ఫ్రీ.

Calcutta Watch Co., (Sec 150)
Post Box No. 12203,
Calcutta.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

## దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

ప్రఖ్యాతిచెందిన

వికెటంపెనీవారి

## జమున


గనేరియాకు

తెల్ల, గజ్జి, తామర, పాత సకలమైన చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయును.

ఏజంట్లు:—వి. వి. రమణరావు.

ట్రంకురోడ్డు — నెల్లూరు.

## నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని, పూర్తిసెట్టుగాగాని కట్టబడును.

పండ్లు కట్టడమేగాదు, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడినపండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.

డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

వచ్చేవారం 4 పేజీలు

కరెంటు కొరత వలన అయినందున వచ్చేవారం 4 పేజీలు మాత్రమే ప్రకటించబడును.

—మేనేజరు.

జమీన్ రైతు
22—9—44

# 'క్విబెక్' ఫలితం.

భారత సమస్యనుగురించి రూజ్‌వెల్టు, చర్చిల్‌లు ఏమో మాట్లాడుతారనీ, ఏమేమో చేస్తారనీ రెండు, మూడు వారాలుగా ప్రపంచ మంతటా పత్రికల మార్మ్రోత చిట్టచివరకు కెబెకతో అంతమైంది.

మొదటినుంచీగూడ యీ 'మహానాయకులు' ఏమో త్రవ్వి తలనబెడతారను ఆశ మాకేకోశమునాలేదు.

భారతదేశంలాంటి పతితదేశాల సమస్యను వారు కూలంకషంగా చర్చిస్తారనిగానీ పతిత ప్రజల కానందదాయకముగా నిర్ణయిస్తారనిగాని అనుకోవటం కేవలం అడియాసే!

మొన్న మంగళవారంనాడు వచ్చిన వార్త సుబట్టి భారతదేశం సమస్య వారికి 'పకర టింటి ముచ్చట'యిందని తెలిసింది.

ఒకప్పుడు ప్రపంచమంతటికీ జ్ఞానభిక్షను పెట్టిన భారతదేశ సమస్య, యీనాడు వారి పకరటింటి ముచ్చటయిందంటే భారతదేశమన్నా, భారతసమస్యఅన్నా, వారికిగల నిర్లక్ష్యమును, తూష్ణీంభావమునే ప్రకటించు తుంది, భారతదేశాన్ని తమకాలిక్రింద కలకాలం వుంచుకోవాలనే వారి అపేక్ష కిదే ప్రబలనిదర్శనం.

యుద్ధంసమాప్తము కానున్నసుముహూర్తం ఆసన్నమౌతున్న యీసమయంలో, ప్రపంచ జనసంఖ్యలో అయిదవవంతు ప్రజలుగల భారతదేశంమాట యెత్తుకోకుండానే, యుద్ధానంతర సమస్యలగురించి ఆలోచనలు జరుగుతున్నాయంటే, యుద్ధానంతరముగూడ భారతదేశములాంటి నల్లజాతులన్నిటినీ పెద్ద ఆశయాలకు పోరాడుచున్నామను పెద్దమనుష్యులే దాస్యబంధములచే మరింత బంధించి వేయనున్నారనియే నమ్మవచ్చును.

అమెరికా సెనేట్‌లో "ప్రపంచమంతటికీ స్వాతంత్ర్యంవుండాల"ను పుల్‌బ్రైట్ తీర్మానం అంగీకరించబడినా, భారత స్వాతంత్ర్యప్రకటన అత్యవసరమను పిలిపునిచ్చేదిక వున్నా, అవన్నీ వాగాడంబరత్వమునే గాక క్రియలో అమెరికా ఏమీ చేయదనియే యీ క్విబెక్ పకరటింటి ముచ్చటవల్ల విదిత మౌతుంది.

భారత స్వాతంత్ర్యమును, తద్వారా నిజమైన ప్రపంచశాంతి అభ్యుదయములకు కట్టుబడియున్న భారతదేశముకు యీక్విబెక్ పంభాషణానంతరం అమెరికాప్రజాభిప్రాయం విదితమైనట్లే.

ఇక అమెరికాగానీ, రష్యాలుగానీ భారత సమస్య విషయంలో ఏమీ చేయలేవని తేల్చుకున్నతర్వాత భారతదేశం, తన స్వాతంత్ర్యముకేగాక, పతిత ప్రజా స్వాతంత్ర్యముకు, ప్రపంచశాంతి అభ్యుదయాలకు గాంధీజీ మార్గానుసారియై పాటుపడటమే శరణ్యము: తారకము.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## ఏటికి నీళ్లు

19 తేది సాయంత్రం 7 గంటల ప్రాంతంలో క్రొత్తగా నీళ్ళువచ్చినవి. 20 తేది అనకట్టమీద 3½ అడుగు నీళ్లున్నవి. 21 తేది 2½ అడుగు నీళ్లున్నవి. రేపటి, నెల్లూరింట పూర్తిగా తగ్గిపోవచ్చు.

ఏటికి నీళ్లువచ్చినప్పుడంతా కొంతమంది మనుష్యులు ప్రమాదవశాత్తు చనిపోవడం చూస్తున్నాము. అధికార్లు జాగ్రతవహిస్తే ప్రమాదం జరగదు. మొన్నటి ప్రమాదంచూడండి నీళ్ళు ముందుగావస్తవనితెలుసు. అలాంటప్పుడు ముందుగానే ఏటిలకు పులునిగించి పోలీసుబందోబస్తువుంటే యీప్రమాదం జరిగేవుండదు. సాయంత్రం 7 గం॥కు గూడ తలుపులునిగించకుండా వుండడం, 19 తేది సా॥ 7గం. కు అనకట్ట ఉద్యోగులు పోలీసుకు రిపోర్టుచేసినా 20 తేది సాయంత్రంవరకు పోలీసు శ్రద్ధ యివ్వకోవడం విచారకరం. అయితే 20 తేది సాయంత్రం డిప్టికలెక్టరు నోటీసుకురావడం, వారు అప్పుడే డి. వై. యస్. పి.కి కబురుచేయడం, మరుక్షైన విగ్రహం డి. వై. యస్. పి. వెంటనే తగు ఏర్పాటుచేయడం సంతోషించతగిన విషయమే.

ఇక మీదనైనా సంగంవద్దనుండి పెరిపోవాగానే అధికార్లు శ్రద్ధవహించి బాటసారుల ప్రాణాలు కాపాడుదురని ప్రార్థన.

పడవలవద్దగూడ అలబలా లేకుండా ఎక్కిస్తున్నారు. గతపర్యాయం అందువల్ల పడవ మునిగి 50 మంది దాకా దింక గొట్టడం ఉద్యోగులకు జ్ఞాపక మున్నదనుకుంటాను. కావున యికమీదట పడవ వేయడం ప్రారంభించగానే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రార్థన. 20 తేదినాటినుండి యిక్కడాగూడా ఏర్పాటు లేశారుకేంది. మైపెమ్ము అపడవలు చాలా శిథిలావస్థలో వున్నవి. 19 రాత్రి ప్రమాదమప్పుడు పడవల కదిలిస్తే కొన్ని తెప్పలు, కొన్ని గడలు విరిగిపోయినవి. ఏస్పులను ఏవిధంగా తప్కీ చేస్తున్నారో? అవిధంగానే పడవలను కూడా తప్కీ జేసి లైసెన్సు లివ్వాలని మాసలహా.

మరొక విషయమేమిటంటే ప్రమాదమప్పుడు ఉపకరించడానికి ఒక స్టీంలాంచి వుండే బాగుండును. దానిఖర్చు ప్రభుత్వం భరించి, పోషణభారం మున్సిపాలిటీ, జిల్లాబోర్డుల నెత్తిన వేయవచ్చును. కలెక్టరువారు యీ విషయం ఆలోచిస్తే బాగుంటుంది స్టీంలాంచియేగన వుంటే 19 తేది రాత్రి కొట్టుకపోయిన కమలమ్మను ఒక్క క్షణంలో రక్షించియుండవచ్చు. ఈ పడవలు నీటి వేగానికి పోలేక వ్యర్థశ్రమ అయిపోయె.

## కట్టెలు

ఎక్కువధార తగ్గినది. నెత్తిమోపులవారిని ఫ్రీగా రానిస్తున్నారు టవునులోనికి, ప్రైవేటుగా తెచ్చుకొనే వారికి పరిమెట్లు ధారాళంగా యిస్తున్నారు. కాని వర్షాకాల దార ప్రతిమానవృష్టి బాధిస్తున్నది. యీ వచ్చే కష్టై ఆరోజుకారోజునసరిపోవుచున్నది. ఏదినం కష్టెరాకుంటే ఆదినం పొయిలో పిల్లిలేవదు.

అందువల్ల అధికార్లు నెల్లూరు టవునులోను, నెల్లూరు తాలూకాలోను బండ్లనన్నిటిని రిక్విజషను చేసి ఆ బండ్లద్వారా 1000 టన్నులకష్టైను స్టాకు చేయవలెనని సంకల్పించినారు. అందుకోసరం తహశీల్దార్, డిప్టికలెక్టరుగారలు ప్రతిగ్రామం తిరిగి బండ్ల రిక్విజిషణకార్యంలో నిమగ్నులైయున్నారు. అంటే హోల్‌సేల్‌డీలరు మహబూబ్‌ఖాన్‌సాహెబు గారు ఓడిపోయినారన్నమాట. ఇక సర్వము అధికార్లభుజాలమీద వడ్డదన్నమాట. ఏ హోల్‌సేల్ డీలరైనా యింతేననేమాట మాకెప్పుడో తెలుసు. అయితే యీ సాహెబుగారైతే బాలింపేద, విమానాలమీద తెప్పిస్తారని ఏమేమో సంకలు యెగుర వేశారు. సరే! అట్లయితే యావత్తుబండ్లు అధికార్లు రిక్విజిషణచేసి యిప్పించేట్టుంటే యీ హోల్‌సేల్ డీలరుకు టన్ను 1-8 రు 2-8-0 లు లాభం యివ్వవలసిన అగత్యంలేదు, ఆవిషయం కలెక్టరుగారు ఆలోచించవలెను.

మరిన్నీ బండ్ల రిక్విజిషన్ను గూర్చి రాబోకాలో ఆలజడి వున్నది. దానిని గూర్చి యిదివరకే మేము చెప్పియున్నాము. నెల్లూరువారికి పల్లెంవారమెందుకు శ్రమపడి బండ్లు పంపాలె అంటారేమో: యుద్ధంలో నిమగ్నమైన స్టీమర్లెందుకు మన మహామేహా రోగులకోసరం ఆస్ట్రేలియా గోధుములు తెర్చి మన అంగళ్లు నింపాలే: ఇవి యుద్ధదినాలు, సమిష్టి ప్రజల తిండి ప్రశ్నలోవారు వీరననేం అందరు తమకు తోచిన విధంగా సాయపడాలె. రేపు ఒకవేళ పెన్నారు డెల్టాలో క్షామం వచ్చిందంటే గోదావరి రైతుల బండ్లను రిక్విజిషణ చేసి ధాన్యాన్ని మనకోసరం అరైలు స్టేషనులకు తోలిం చాలె. అప్పుడు గోదావరి రైతులు నెల్లూరు ప్రజల కోసరం మాబండ్లెందుకు కష్టపడాలె అంటే ఆ ప్రశ్నకు ఏమిసమాధానం చెపుతారు, అదే మన జాతీయప్రభుత్వంవుంటే ఎంతయినాకష్టించి ఎక్కడా ఒక ప్రాణిని వస్తుబెట్టి యుండదు, రైతులు యింకా యెక్కువ సాయపడాలని వచ్చేవారు. కావున రైతులు వెనకా ముందు చూడక వెంటనే తగిన విధంగా సాయపడాలె.

వర్షాకాలం వస్తున్నది. అధికార్లు అశ్రద్ధవహించారంటే వర్షంవస్తే బండ్లుతొస్తుగాపోలేవు, అప్పుడు ప్రజలు కష్టైలులేక నల్లులుమాడినట్లు మాడవలసి వస్తుంది. కావున అధికార్లు వెంటనే చురుకుదనం వహించాలె.

నెల్లూరు తాలూకానుంచి పొయ్యేబండ్లు బండి 1కి క్వై టన్ను కష్టైగూడ వేసుకరావడంలేదు, అది మరీ అన్యాయం. చింతారెడ్డిపాళెం రెండుబండ్లుచేరి 66 గుండ్ల కష్టైతెచ్చినవి, కావున కష్టైవేసేచోట బండి, ఎద్దుల తారతమ్యాన్నిబట్టి కష్టైయెక్కించేట్టు చూడాలె.

• • •

ఇప్పుడు డొడ్లలోకివచ్చిన కష్టైను మధ్యాహ్నం యిస్తున్నారు. ఇందువల్ల చాలామంది కోష్టిలు, ఆఫీసులకు పొయ్యేవారు బాధపడుతున్నారు, అట్లుగాక సా॥ 5 గం॥ లనుండి పంపకంచేస్తే బాగుంటుందని చాలామంది కోరుతున్నారు. దానిమంది చెడ్డలు అధికార్లు ఆలోచించాలె.

• • •

దండువారివీధి పడమరప్రక్కనవుండే దొడ్డిదారు మహమ్మదీయులు. అక్కడనే బంగారు పనిచేసే దుకాణంవుంది. ఎప్పుడూ 10 మంది మహమ్మదీయులుంటారు. హిందూస్త్రీలు యిబ్బంది పడుతున్నారు. అదిగాక మహమ్మదీయులకు యెక్కువ కష్టైయిచ్చి హిందువులకు తక్కువ యిస్తున్నారని చాలమంది చెపుతున్నారు. మాసలహా ఏమిటంటే కష్టైలదొడ్డి అక్కడ మార్చి దండువారివీధి మధ్యభాగంలో ఎక్కడైనాబెడితే యీ ఆక్షేపణలేమీ వుండవని మా అభిప్రాయం.

## అవీ-ఇవీ

జిల్లా మునసబ్ జి. నాగిరెడ్డిగారిని నేషనల్ వార్ ప్రెంటు అర్గనైజరుగావేశారు, మునసబుగా మంచి పెద్దమనిషి అని పేరుసంపాయించుకున్నవ్యక్తి. రెడ్డిగారు యీ వుద్యోగాన్ని వీకరించుమాత్రం మాకు సుతరాం యిష్టంలేదు.

• • •

కోటవర్లిగూడూరు వంగల్లు కోదండరామరెడ్డిగారి అవిభక్త కుటుంబీకులున్నూ, స్వర్గీయ పానకా పెంచలురెడ్డిగారి పుత్రులున్నూ అయిన పి.ఆర్. గోపాలకృష్ణారెడ్డిగారు పర్షియాకు ఆయిల్ కంపెనీలో అకౌంటు యింజనీయరుగా రు 450ల జీతంతోపోతున్న సందర్భమునవారిమిత్రులుకొందరు నెల్లూర్లో 18 తేది సా॥ టీపార్టీ యిచ్చారు. రెడ్డియువకులు, ప్రముఖులు పలువురువచ్చారు. సభాధ్యక్షులు మాలెకొండారెడ్డిగారు, తిక్కవరపు పఠాభి, గోపాలరెడ్డి, సబ్ డివిజనల్‌ఆఫీసరు తంబు మల్లారెడ్డి, మునసబ్ నాగిరెడ్డిగారలు ఆయువకుని ప్రోత్సహిస్తూ, ఆశీర్వదిస్తూ మాట్లాడిరి. గోపాలకృష్ణారెడ్డిగారు 20 రాత్రి మెయిలులో మద్రాసునుండి బొంబాయిమీదుగాపర్షియావెళ్లిరి.

• • •

జిల్లాబోర్డు మీటింగు 22-9-44 తేది సా॥ 4.30 గం॥కు నెల్లూరులో జరుగును.

• • •

రైతులకు ఉపకరించే ఇనుపసామానులు వ్యవసాయ శాఖద్వారాను, నెల్లూరు మార్కెటింగు పెడరేషన్‌ద్వారాను పంపకం జరుగుతున్నది. ఇది కొందరుపొందరు చేతులకుమాత్రమే అందుతున్నది.

అసలు వీరిద్వారా పంపకము జరుగుచున్నదని ఎంతమందికి తెలుసు? కావున పెడరేషన్ ఉపాధ్యక్షులకు మాసూచన ఏమిటంటే వస్తువులు సమగ్రంగా చేరినతర్వాత స్థానిక పత్రికలద్వారా ప్రకటనచేసి దరఖాస్తులు ఆహ్వానించి అందరికిధనవంతులకంటే పేదరైతులకుఅందేట్లు చూడమని మా సలహా.

• • •

కె.యల్. నారాయణరావుగారు తంజావూరు జైలునుండి ఒక నెలరోజులు పెరోల్‌మీద14 తేది విడుదలైవచ్చిరి.

• • •

కస్తూరిబానిధికి నెల్లూరు మండల నటకులు అల్లూరు కృష్ణవిలాససభ పేరుతో మద్రాసులో యీ 24తేది రామదాసు ప్రదర్శింపబోవుచున్నారు: కొండకావెంకటేశ్వర్లురెడ్డి, దొడ్ల సుబ్బరామరెడ్డి, సూళూరుపేట ఆరవభూమి రామచంద్రారెడ్డి, ఇంటి కృష్ణరావు ప్రభృతులు పాల్గొంటున్నారు.

నెల్లూరులో యింతవరకు చలనంలేదు, అక్టోబర్ 2 తేది సమీపిస్తున్నది. బొబ్బిలి, పిఠాపురాలు చెరి 25 వేలు సమర్పించారు, వెంకటగిరివారివంతు 40 వేలకు యెదురుజూస్తున్నారు. రు 25 వేలు యిస్తానన్నాడట, రామచెంద్రారెడ్డిగారిని ఈనిధికి తప్పిచ్చారని జస్టిసుపార్టీవారు సంజాయిషీ అడగడం, అచ్చె నేను యివ్వలేదని సమాధానం చెప్పుకోవడం జరిగింది. అంటే పదరునిధికి చందాయివ్వదలదు కొనట్లు రెడ్డిగారి సమాధానధోరణినిబట్టి అర్థమౌతున్నది. తమపార్టీలోవుండిన బొబ్బిలి, వెంకటగిరి ప్రభృతులు ఉదారంగా ముందుకు నడవగా, వారికంటే ముందరుగు వేయవలసిన రామచంద్రా రెడ్డిగారు ముందువెనకలాడడం ఏమాత్రం సబబుగా కనిపించడంలేదు. వీరి ధోరణినిబట్టిచూస్తే ఆంధ్ర జమీందారులకు, రెడ్డిగారికిని పార్టీవిభేదాలున్నవాయనిధ్వనిస్తున్నది. రాజకీయానికి సంబంధంలేని కస్తూరిబానిధికిగూడా పార్టీ విభేదాలా?

మండలీయులు యీ విషయంలో త్వరపడాలనీ, డబ్బు పంపదలచుకున్నవారు జిల్లాకమిటీ ఖజాన్చీ రేబాల దశరథరామరెడ్డిగారిపేర పంపమని కోరుచున్నాము.

• • •

నెల్లూరు మండల హిందూసభవారి శరన్నవ రాత్రుల ప్రోగ్రాం:-

18 తేది పూరేగింపు, 19 తేది వ్యాయామ క్రీడల పోటీ ప్రారంభం, 20 తేది సారస్వత పోటీపరీక్షలు, 21 తేది గానపరీక్షలు, 22 తేది సాయంత్రం పుర మందిరాన సభ. 23 తేది సా॥ హిందూసభ ఆఫీసులో తానమువదించిన "హిందూపద్ పాద్ షాహీ" మండి మరుపూరు కోదండరామరెడ్డి (హరికుడు)గారు కతిపయ పుట్టములు పఠింతురు, 24 తేది కళకస్థాపన, సభ, 25 తేది సా॥ 3 గం॥కు పురమందిరాన సభ.

భారత స్వాతంత్ర్య సంపాదనా ప్రయత్నంలో 40 కోట్ల భారతీయులు ఒక్కమనిషిగా గాంధీజీ వెనుకనిలబడి, సర్వశక్తులను గాంధీజీ నాయకత్వంలో కేంద్రీకరించి, విజయమార్గమున వీరోచితంగా స్వాతంత్ర్యరథమును త్వరితగతి ముందుకు నడిపించి విజయలక్ష్మిని వరియించాలి.

దీనికి గాంధీజీ-జిన్నా సమావేశము మార్గదర్శకమగుగాక యని ఆశించుచున్నాము.

—కొరవ 5.వ పేజీలో

## నెల్లూరు ముచ్చట్లు

[4.వ పేజీ తరువాయి]

అధ్యక్షులు మైలవరం యువజమీందారుగారు. బహుకరణాల వంతకం, 27 తేది సా॥ విజయదశమి ఊరేగింపు. రాత్రి సభాభవనమున హరికథ.

### వెంకటగిరి నూలు రేషన్ సభ

జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరుగారు 25—9—44 తేదిన తాలూకా చేనేత పారిశ్రామికులకు నూలు రేషనింగ్ కార్డులు యివ్వ సందర్భమున జరుగు సభకు కావలి నూలు వర్తక ప్రముఖులును, ఉదారులునగు, చిల్లా పిచ్చయ్యగారు అధ్యక్షత వహింతురు. చేనేత పరిశ్రామికులు, నూలువర్తకులు అభిమానులు విచ్చేయుమని అధ్యక్ష్యం వహించిన మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ సెక్రటరి, యం. వెంకటప్పగారు ఆహ్వానిస్తున్నారు.

### సానుభూతి

జిల్లా రిజిస్ట్రారు వై. శేషగిరిరావుగారు 10 తేదిన దివంగతులైరని తెలుపుటకు చింతిల్లుచున్నాము. మంచివ్యక్తి. వీరిస్థానే నెల్లూరు మండలీయులైన మద్దాళి సుందరరామయ్యగారిని నియమించారు.

• • •

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలరున్నూ, ముఖ్యమైన ఒక వకీలున్నూ అయిన అష్టకాల పట్టాభిరామయ్యగారికి అకస్మాత్తుగా 17 తేది జబ్బుచేసినది. 18 తేది ఉదయం మద్రాసు తీసుకొనుపోవుచుండగా సూళూరుపేట ప్రాంతమున మరణించిరి. గట్టి వకీలొకరిని సింహపురి గోల్పోయినది. వారి సోదర బృందానికి, వారి అల్లుడు డాక్టరు టి. నరసింహం గారికి మా సానుభూతి.

• • •

పొణకా పట్టాభిరామరెడ్డిగారి తనయ, సుగుణాఢ్య శ్యామలాదేవి టైఫాయిడ్ జ్వరంలో బాధపడుతూ 18 తేది కాళహస్తిలో తండ్రిగారింట అసువుల బాసెను. ఈమెగారికి యీమధ్యనే వివాహమైనది. పుత్రికను గోల్పోయిన తలిదండ్రులకును, బంధువర్గానికిని మా సానుభూతి తెలుపుచున్నాము.

### "ఆదర్శప్రాయుడైన హెడ్మాస్టరు"

#### గాలి నారాయణరావుగారికేసు

కమిటీలోని ఒక మెంబరు యింటికి గుంటూరు హిందూ కాలేజి హైస్కూలు హెడ్మాస్టరుగారగు నెల్లూరువాసి శ్రీ గాలి నారాయణరావు యం. ఏ. గారుమార్కులరిజిష్టరును ఒకమెంబరుగారి యింటికి పట్టుకవెళ్లనందున డిస్‌మిస్ చేసినందుకు తన్ను మరలహెడ్మాస్టరుగాఉంచుకోమనీ, లేదా రు 6831లు నష్టపరిహారం కట్టివ్వమని వేసినదావామీదగుంటూరు సబార్డినేటు జడ్జిగారుయిచ్చినతీర్పులోని సారాంశం:-

"హైస్కూలు ఆవరణం దాటి మార్కుల రిజిస్టరును హెడ్మాస్టరు తీసుకపోయి మెంబరుగా ఉండే ఒక వ్యక్తికి చూపుటకు నిరాకరించడం అనేది అక్రమముగాదు. ఈ గందరగోళానికంతా యిదొక్కటే కారణం. పిల్లల ప్రమోషను జవాబుదారీ హెడ్మాస్టరుకే వుండాలి. కావాలంటే కమిటీ స్కూలు ఆవరణలో మార్కుల రిజిష్టరును తనిఖీచేసుకోవచ్చు. మార్కుల రిజిష్టరును చంకబెట్టుకొని కమిటీ మెంబరు యింటికిపోవడం హెడ్మాస్టరు హోదాకు లోటు.

అదిగాక ఈ హెడ్మాస్టరు స్కూలును మంచి ఉచ్ఛస్థితికి తీసుకవచ్చారు. మంచి రిజల్ట్సు, మంచి నమ్మకము- స్కూలు అభివృద్ధికి యివే కారణం. స్కూలునందు వీరికి అమితశ్రద్ధ. ఆదర్శప్రాయుడైన హెడ్మాస్టరు కాబట్టి స్కూలు మంచికోసరం కమిటీవారు నారాయణరావుగారిని హెడ్మాస్టరుగా ఉంచుకోవడం కమిటీ చేయదగిన ఉదారమైనపని. అటువంటి ఘనతనుచూపేవని కమిటీవారు చేస్తారని నమ్మకంలేదు. కాబట్టి లెక్కప్రకారం వడ్డీ ఖర్చులతోటి వారికి నష్టపరిహారం కట్టివ్వవలెను" అని తీర్పు చెప్పిరి.

---

## రైతు లోకము!

### ఆంధ్రరాష్ట్ర ధాన్యం వుత్పత్తిదారుల సభ

అక్టోబరు 6 తేదీన మోదుకూరులోనే జరుగును.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ నన్నపనేని వెంకటసుబ్బయ్యగారి విజ్ఞప్తి:—

ఆంధ్రరాష్ట్ర ధాన్యం వుత్పత్తిదారుల సభ మొదట్లో యీ 17 తేదీన మోదుకూరులో జరుగుననీ, తర్వాత 27 తేదీ తెనాలిలో జరుగునని ప్రకటించబడినది.

కానీ ఆరెండు ప్రకటనలు సరిగాదు. మహాసభ అక్టోబరు 6 తేదీ మోదుకూరులోనే జరుపుటకు చురుకుగా ప్రయత్నములు జరుగుచున్నవి. గ్రామంలో పెద్దలతో పలుకుబడిగల ఆహ్వాన సంఘంగూడా ఏర్పడి అన్నియేర్పాట్లు జరుగున్నవి.

తెనాలిలో రేషనింగు ఆటంకమువల్ల యితర గ్రామాలనుంచివచ్చు వారికి భోజన సదుపాయములు వగైరా ఏర్పాట్లు జరిపించటం కష్టంగావున్నందునను, మొదట్లో మహాసభను ఆహ్వానించిన మోదుకూరుగ్రామంలోనే సభ జరుపుట వుచితంకావునను, సభను అక్టోబరు 6 తేదీన మోదుకూరులోనే జరుపుటకు నిశ్చయించబడినది. ఈ మార్పును ఎల్లరూ గమనించప్రార్థన.

### కురుచేడులో

కందుకూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారికి నె. జి. జ. రై. సం. కార్యదర్శి సమర్పించిన మెమోరాండం:—

పై ఆఫీసరుగారు కురిచేడు వచ్చిన సందర్భంలో 16—9—44 తేదిన దర్శి డివిజన్ జమీన్‌రైతుల తరఫున మహానంద చౌదరిగారు మెమోరాండమును సమర్పించి రైతుల యిబ్బందులగూర్చి నివేదించిరి. అన్నివిషయాలగూర్చి చర్చించినమీదట బియ్యం కోటా జాస్తి చేయిస్తామనియు, 16 చెరువుల రిపేరుకు సిఫార్సుచేస్తే రాజాగారు టైంకావలెనని కోరిరనియు, అయినా తక్షణావసరాల తెలిపితే సిఫారస్ చేస్తాననియు, వ్యవసాయ పనిముట్లు విషయం, కంచెలవిషయం, మున్నగునవి తగిన చర్య పుచ్చుకుంటాననియు సెలవిచ్చిరి. (మెమోరాండంలోని విషయాలు వచ్చేవారం.) —మా. వి.

## వైద్యం

### విరమించుకొన్నాను.

అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠంవారి పక్షమున ఆంధ్రప్రాంత భిషక్పరీక్ష కార్యవిధానమును యింతవరకు నడుపుచుంటిని. ఇకకార్యభారముచే వదలుకొనుచున్నానని నోరి రామశాస్త్రిగారు తెలుపుచున్నారు. ఇకమీద ఆంధ్ర వైద్యమండలివారు యీ కార్యక్రమమును నడపెదరు.

### కామెర్లు

పసిరకలు, పూడుకామెరలు, పసిబిడ్డలకువచ్చే బిడ్డకామెర్లు, ఎక్కడా నెమ్మదిగానివిగూడా బుచ్చిరెడ్డిపాళెం వైన సుబ్బయ్యగారు ఉచితంగా బాగుచేస్తారు.

### గడువుచాలదు

ఆంధ్ర వైద్యమండలి సభ్యత్వగడువు 20—9—44 తేదిగా నిర్ణయించారు. ఆగడువు చాలదు. మరొక నెల పొడిగించవలెను. —ఒక వైద్యుడు.

### నెల్లూరు వైద్యుల సమావేశము

అఖిలభారత వైద్య సమ్మేళనము యీదఫా బెజవాడలో జరుగనున్నది. మనజిల్లానుండి ప్రతినిధులనంపుట, ఖర్చులకు మనమేదైనా ద్రవ్యమును పంపుటనుగూర్చి ఆలోచించుటకు 24—9—44 ఆదివారము సా॥ 4 గంటలకు నెల్లూరు రాయజీవీధిలో నుండు భారద్వాజ ఆయుర్వేదాశ్రమమున వైద్యుల సమావేశం జరుగును. వైద్యులెల్లరు విచ్చేయవలెను. —యేటూరు శ్రీనివాసాచార్యులు —పులుగుండ్ల నరసింహశాస్త్రి

---

## ముఖ్యవార్తలు

మద్రాసు ఆంధ్రమహిళాసభవారు దసరా ఉత్సవాలు 23 నుండి 28 వరకు జరిపెదరు.

ఖాదీప్రదర్శనం, చిత్రకళ, గృహపరిశ్రమ, చేతిపనుల ప్రదర్శనములు, సంగీత-నృత్య-తెలుగు వ్యాసరచన, వక్తృత్వపోటీలు జరిపెదరు. ఆంధ్ర దేశంలోని అన్ని స్త్రీలసంస్థలు పాల్గొనవచ్చును. వివరములకు: ఆంధ్రమహిళాసభ, మైలాపూర్, మద్రాసు కువ్రాయవలెను.

• • •

పెరోలుపై విడుదలై, పెరోల్‌కాలంపూర్తిఅయిన పిమ్మటగూడ జైలుకు వెళ్లకుండా బయటనే కొంతకాలంగా వుంటూవచ్చిన శ్రీ భూపతి కోటేశ్వరరావుగారిని బందరువద్ద ఒకగ్రామంలో అరెస్టుచేశారు.

• • •

'కస్తూరిబా జాతీయస్మారకనిధికి స్థానికసంస్థలు విరాళము లివ్వగూడదు' అని మద్రాసు ప్రభుత్వం హుకుం జారీజేసింది.

• • •

'మీ మనుమణ్ని చూడటానికి పెరోలుయిస్తాము చూచిరండి' అని ప్రభుత్వంవారు నెహ్రూకు సూచనచేస్తే, నాకు పెరోలువద్దు అని ఆయన నిరాకరించాడట. భావమరిది పండిట్ మరణించినపుడు, చెల్లెలు విజయలక్ష్మిని ఓదార్చటానికి తనకుగానీ, మరణశయ్యపైవున్న భార్యను చూడటానికి ఆజాదుకుగానీ పెరోలుయివ్వని కోపప్రదర్శనమా ఇది?

• • •

శ్రీమతి అభాచెనర్జితో బొంబాయిలో గాంధీజీ మనుమడు కనూగాంధీవివాహం బొంబాయిలో మంగళవారం జరుగునట! ఐనా గాంధీజీ తిరుబడిమీదనే లగ్ననిశ్చయం ఆధారపడుతుంది. ఆయనకుతీరుబడిలేనిచో పెండ్లివాయిదా పడుతుంది. అసలుఇదివరలో వర్కింగ్‌కమిటీ విడుదలయ్యేదాక పెండ్లిచేసుకోనని కనూ అంటూవచ్చారు. మరి యిప్పుడు నిశ్చయాన్ని మార్చుకున్నట్లేనా?

• • •

అమెరికాలో ఇటీవల సంభవించిన తుఫానువల్ల 39 మంది మరణించారు. 15 కోట్ల రూపాయల ఆస్తినష్టం.

### కడపటి యుద్ధవార్తలు.

హాలండునందు ఉట్రిక్టు, గెల్డర్లండను ప్రదేశములందు మరిమూడు ప్రదేశములలో మిత్ర ఆకాశ సైన్యములు దిగినవి.

ఫిన్లండు, రష్యా సంధిపత్ర మిరువురి ప్రతినిధుల సంతకమైనదనివార్త.

### దండిగుంట ఆసుపత్రి

పేరుకు ధర్మాసుపత్రేగానీ. మందులుమాత్రం చిన్నమ్మవారు కనికరిస్తేనే కదులుతామంటాయ్. ఎక్జామినేషన్‌ఫీజు, మెడిసిన్‌ఫీజ్, నిద్రలేపినందుకు ఫీజు, కరిక్రైఫీజు మెరిట్రైఫీజు....ఇన్నిఫీజులు యీకరువు కాలంలో వెంకటగిరి దివాణపు శిస్తుల్లాగా, వేధిస్తూ రోగులకు మనోరోగం తెచ్చిపెడుతున్నాయి. డాక్టర్‌గారూ కాస్త కనికరించండి. —మీ పేషెంట్.

---

### రెక్కలబాంబుల ఘోరము.

ఈదినమువరకు లండనునగరమందు రెక్కలబాంబులవల్ల 11 లక్షల 4 వేల గృహములకు దెబ్బతగిలినది. సగము, పాతిక, మూడుపాళ్లు కూలిన ఇండ్లసంఖ్య ఇది. పూర్తిగా నాశనమైన ఇండ్లు 23 వేలు మాత్రమే. శత్రువిమాన దాడివలన 1940 వ సంవత్సరమునుండి యిప్పటివరకు 84 వేల నివేశనములు సర్వనాశనమైనవి. దెబ్బతిని మరమత్తావశ్యకమైనవి 1 లక్ష 42 వేలమాత్రము.

• • •

బ్రిటిషు రహస్యాస్త్రము Flying Dustbin ఎగిరే చెత్తడబ్బాయనునది సీగ్ఫ్రీడు ప్రాకారమును పగులగొట్టుట కుపయోగింపబడు నట.

### నాకుదొరికిన సొత్తులు.

నెల్లూరు దొర్నాలరోడ్డు 26 మైలులో రు 30 లు నోట్లున్నూ, వెదుళ్ల పరిమిట్లు పెట్టియుండిన పర్సున్నూ దొరికింది: స్వంతదార్లు రుజువుపరచుకొని తీసుకపోవచ్చును.

సంగం 21—9—44 } గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డి.


## కావలెను

వెంటనే ట్రెయినింగు తీరిన ఇద్దరు హిందూ టీచర్లు కావలెను. హెచ్చుజీతము లివ్వబడును. వివరములకు: "యస్. వి. శేషయ్య, కలిగెలపాళెము, మాదరాజుగూడూరు పోస్టు, నెల్లూరు తాలూకా" అనివ్రాసికొనుడు.

## గాంధీ జయంతికి ఖద్దరువెల తగ్గింపు.

శ్రీ గాంధిజయంతికిగాను 20.9.44 నుండి 2.10.44 వరకు రు 1-కి ఒకణా ధర తగ్గించి విక్రయించబడును.

అఖిలభారత చరఖాసంఘం.

ట్రంకురోడ్డు. :: నెల్లూరు.

## నెల్లూరు వినాయకలో ★

చెంచులక్ష్మి * | 3 వ వారం ఆఖరు

తరువాత ఫిలిం:—

* పూంజి *

POONJI

రాగిని — మనోరమ — జయంత్.

25—9—44 సోమవారం స్త్రీల కుటుంబములకు ఫ్రీగా ఆటలు చూపబడును. టైము 3 గం. నుండి 6.

## దశరా ★

ట్రంకురోడ్డు,
నెల్లూరు.

శుభసమయమున మా అభిమానులందరకు మా అభినందనములు. వారికి నూతనోత్సాహము ఐశ్వర్యాభివృద్ధి దేవుడు ప్రసాదించుగాత!

తమ శుభచింతకులు
శ్రీ
దివాకర స్టోర్సు.

# ★ మధుకణాలు ★

## కవికోకిల దువ్వూరు రామరెడ్డిగారికి

గుంటూరులో సమర్పించిన ఒక స్వాగతపత్రంలో జాలువారిన మధురస్రవంతి నిదే సాహిత్య పిపాసులకు త్రావించుచున్నాము,

"మహాకవీ!

నీవు నడపిన " స్వాతంత్ర్యరథము " మమ్ములను వదలి వరుగెత్తినట్లున్నది.

నీ రథంలోని "నిజప్రదాన దుర్వార పవిత్ర మూర్తి" ఒకచేతనున్న "ధర్మరంజపాత్ర" క్రింద జారిపగిలెనో ఈనేల నెత్తురుకాల్వలు కట్టినది.

నీవు ఈనేల నడువక విరిగిని పరుగెత్తితివో? ఎంత అనుభవించినను తరగని ఈ కరువుల వంట యేమి? ఈ చావుకాని చావు మేము పడలేకున్నాము. నీ రథమును మరల త్రిప్పుదువా? త్రిప్పి- "చక్రనేమిలు తాకిన స్థలములెల్ల సస్యలక్ష్మికి కళ్యాణకాలం" లగునట్లు ఒక్కనేల బంగరు పంట పండించుము-

నీవు కృషీవలుడవై సారస్వత కేదారములలో మొలపిన క్రొత్తని 'గతిక' లను నాటితివి. అవి నాటికి నేటికి నీకవితలోని "ముత్యాల జడికి" "మురిపాల గుబురులై" పెరుగుచునేయున్నవి. కాని ఈవాస్తవిక జగత్తులోని "కలుషదుర్దాంత పంకసంకలి"తమ్మైన విషగతికలు పెరుగలాని వేరుల పాకిన వృతము లైనవి కవీ! ఈ విషమును మూలముతోసహా పెకలించి వేయుటకును నీవే సమర్థుడవు. నీ Voice of the Reed లో మాతృత భవిష్యద్హృదయ సంస్కార రసానుభవమందలి స్థాయీభావమైన సహజౌన్నత్యమునే పాడితివి. పన్నుదూచిన వాన కాల్వ నడచి వెళ్ళిన దారిలోని వెదురు పొదలోనుంచి దూసికొనువచ్చు ఏదేనొక,స్తిమితమైన,బలవంతమైన గాలి తరగవలె నుండును. అమావాస్యనాడు ప్రొద్దు గ్రుంకి చెరువుకు పోయివచ్చి బింబెవింపుకొని పార్వ మినాటి తన ప్రణయానుభవము స్మృతికిరాగా చాడని నడకలో గంభీరతను మనవరిపెట్టుచూ పోవు ఏదేనొక ప్రౌఢవనకుమారికవలె నుండును-

గ్రీష్మర్తువోహిడిలో తెలియక జారిన వానజల్లు వలెనుండును.

పౌర్ణమినాటి చంద్రుడు వీడుకోలినట్లు వదలిపెట్టి పోయిన తెల్లని కీర్తికాంతికి వెనుకగా నిరాశ్యమును విష్కల్మషోన్మిషతము నైనందిన వర్తమానమూ అయిన విదియ చంద్రుని తేటవలెనుండును. కవీ! ఒక్కమాట నీపావనాంతలోని 'సాఖి' చేత మాదొక కోరిక నెరవేర్చుదువా! మాటలు నేర్చిన కుందలు వేలకువేలు ఇక్కడవున్నవి. వీటన్నిటిలో దాపును మరపించి ప్రణయ నిర్వేదమును తొలగించి ధైర్య స్థైర్యములను కలిగించు అమృత పానీయములను నింప ఆజ్ఞాపింతువా? జన్మజన్మలకు నీమేలు మరచిపోము. కొన్నివందల ఏండ్లు తరబడిగా ఈపరాధీన స్థితి తీర్చలేని ఋణమువలె, పీడకలవలె, గుది బండవలె మమ్ములను వదలునట్లులేదు. మరి-నీవు మాతోపాటు కావేమో? అవునవును-నీవు మాకంటె మా ఈవైవందిన నిశ్చిష్టమైన ఊహల చరాచరణ ములకంటె అందుబాటులోలేని ఎంతో దూరమున మింపనిలుచుని యుంటివి. మేము వచ్చినదాక నీవక్కడనే వుందువా! మరి మనరాజ్యము పోయినది. ఎన్నరో తేజోవంతులు, బౌదార్యులు, సరస కవితా ప్రియులైన రెడ్డిరాజులునూ పోయిరి. బాసుడా పలికియున్నట్లు 'రెడ్డిరాజ మైపూసిన కుంకుమం ప్రసవపుంపవ యుంటిన కన్నెలొంటి నేడూసర వెల్లియై నవయుచున్నది పంటవెదుళ్ళ సందులలా'

ఏ ఉత్తరరత్తులోనో సర్వజనాభ్యుదయ సూచకమైన ఉదయస్వప్నమును కంటిమి. అస్వప్నములో అనుభవించగా మిగిలిన పిస్తీర్ణమైన తలంబో నీవుగా మాకు మిగిలినది. నీవలనట్లు 'గరిమ గలంబె పిన్నతిక కమ్మల కట్టదు'

నీరస నీరసమైన ఈ కాలవాహినిలో నిలుచుండి లోకకళ్యాణమునకై అభ్యుదయ దాకాలూడుచున్నాము. మమ్ముకూడ నీతోబాటునీస్వాతంత్ర్యరథము నెక్కించుకొని ఈసారి ఈవాస్తవికతలోనుండి మాత్రమే నడిపించుము సారథీ. కవీ"

—

# "గాంధీ చస్తే మన కేమి? పార్టీ పాలసీ మారదు!"

### 1943 ఫిబ్రవరిలో పి. సి. జోషీ హుంకారం

## కమ్యూనిస్టు పార్టీ, వారి గులాము సంఘాలతో విద్యార్థి కాంగ్రెస్ కలసి పని చేయదు.

### తాడంకిలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గము 16 తేది శనివారం సాయంత్రం 4 ఘంటలకు తాడంకిలో సమావేశమైనది. ఎనిమిదిమంది ప్రతినిధులు ఐదు జిల్లాలనుండీ సమావేశమునకు విచ్చేశారు. మూడు జిల్లాలనుండి అర్గనైజర్లు రిపోర్టులను పంపారు. మొత్తం యింతవరకు రాష్ట్రసంఘ కార్యాలయమునకు చేరిన రిపోర్టులనుబట్టి సెప్టెంబర్ 10 తేది వరకు అన్నిజిల్లాలలోనూ మొత్తం 61 కేంద్రాలలో 16329 మంది విద్యార్థులు విద్యార్థి కాంగ్రెస్‌లో చేరారు. ఇంకా ఆఫీసుకు 13681 సభ్యత్వఫారములు తిరిగి రావలసియున్నవి. సభ్యుల జేర్పించుటను అక్టోబర్ 5 తేదిలోగా పూర్తిచెయ్యాలనీ, 15 తేది లోగా అన్ని కేంద్రాలలోనూ ప్రతి 25 గురు ప్రాథమిక సభ్యులకు ఒక ప్రతినిధి చొప్పున రాష్ట్ర ప్రతినిధులను ఎన్నుకొని, రాష్ట్రప్రతినిధుల పట్టికను 20 తేదిలోగా రాష్ట్రసంఘ కార్యాలయముకు పంపవలెనని అన్ని ఆధీనసంఘములను హెచ్చరించినారు.

తిరిగి రాత్రి భోజనానంతరము కార్యవర్గం 3 గంటలసేపు వివిధవిద్యార్థి సమస్యలమీద ఆమూలాగ్రముగ చర్చించి అత్యంత ప్రధాన నిర్ణయములు చేయబడ్డాయి.

ఈ రెండవ సమావేశముకుముందు, యిటీవలనే కమ్యూనిస్టు విద్యార్థి ఫెడరేషన్ కేంద్రకౌన్సిల్ సభ్యులు, మాజీ కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శియునగు శ్రీ యన్. వి. యస్. ప్రసాదురావుగారున్నూ, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కేంద్రకౌన్సిల్ సభ్యులున్ను మాజీ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి సి. హెచ్. వెంకటేశ్వరరావుగారలు కమిటీవారి ప్రత్యేక ఆహ్వానముపైవిచ్చేసి తాము కమ్యూనిస్టు పార్టీకి, వారి విద్యార్థి ఫెడరేషన్‌కు రాజీనామా లివ్వటానికి గల కారణాలను గురించి వివరిస్తూ" విద్యార్థిసంఘాలు వ్యక్తిత్వాన్ని కోల్పోయినాయని, ఏ వరలోనైనా, ఏదైనా తీర్మానము చేయాల్సియుంటుదో అది ముందుగనే కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులోనే పూర్తిగా తయారై నకలో వరాసరివస్తుందని, దాన్ని తు. చ తప్పకుండా అంగీకరించ వలసిందేగాని, ప్రతిఘటించుటను సహించరనీ అరవా అస్వతంత్రమైన కలపెట్టువారిని విద్యార్థి ద్రోహులుగా పార్టీసభ్యులగు విద్యార్థులచే ప్రచారంచేయించుదు. విద్యార్థులలో బలహీనపరచు తారనీ, దీన్ని అంగీకరించని పార్టీ విద్యార్థులు డెమోక్రటిక్ సెంట్రలిజం అను దమననీతికి గురిచేయబడతారని, ఇట్టిని విద్యార్థి ఉద్యమంలోనేగాక ఏ ప్రజా ఉద్యమములోనూ తగదనీ, ప్రజాఉద్యమాలు ఏవీ గూడ ఒక పార్టీకి గులాములై పోరాదని తెల్పారు.

మరియు కాంగ్రెసు గాంధీజీలవల్ల కమ్యూనిస్టు పార్టీ వైఖరిని గురించి తెల్పుచూ. 1943 ఫిబ్రవరి గాంధీజీ నిరశనవ్రత సందర్భంలో గాంధీజీస్థితి ప్రమాదకరంగావుందని తెలియవచ్చిన రోజున 'గాంధీజీ మరణించినా పార్టీపాలసీలో ఎట్టి మార్పు రాదు' అని జోషీ తెల్పారు అన్నారు. ఇలాంటివే యెన్నెన్నోవున్నాయి! అని గుట్టును బట్టబయలు చేశారు.

ఫ్రాక్షన్‌లతో కలియరాదు.

రాజకీయవిషయాలు ఇతర ఎట్టి విషయాంలోనూ విద్యార్థి కాంగ్రెసువారు కమ్యూనిస్టు పార్టీతోగానీ, వారిగులాం విద్యార్థి ఫెడరేషన్‌తోగానీ, కలసి పని చేయరాదంటూ యీక్రింది తీర్మానంచేశారు.

1942 ఆగస్టు 9 తేదీ అనంతరం గత రెండు సంవత్సరాలుగా కమ్యూనిస్టులు, వారి విద్యార్థి ఫెడరేషను జాతీయవాదులను వంచమాంగదళమని ప్రచారముచేసి, భారత స్వాతంత్ర్య ప్రతిరోధకులగు బ్రిటిష్ సామ్రాజ్యవాదముతో చేతులుగలిపి, 'ప్రజాయుద్ధ, దేశరక్షణ' దృష్టితోనే ప్రతిసమస్యను తిలకించి, జాతీయాశయములకు భిన్నముగా 'ప్రజాయుద్ధానుకూల వైఖరినే అవలంభించుతూవచ్చారు.

నేడు గాంధీజీ-రాజాజీ సూచనల బలపరచుటలో గూడ, వాటియందు సంపూర్ణ నమ్మకముతో గాక వాటిని పరిహసిస్తూ, గాంధీజీ-జిన్నా రిరువురికి ఒకరిపై ఒకరికి అనుమానాలు పెంచి, సంభాషణల భగ్నపరచు విచ్ఛిన్నకరపాత్రనే వారు నిర్వహించుచున్నారు.

నేడు విద్యార్థులందరిదృష్టి సర్వత్ర భారతస్వాతంత్ర్యసంపాదన పట్లనే కేంద్రీకృతమై యుండవలసిన యీ సమయంలో, ఎట్టి చిన్న విషయములోనైనగానీ, స్వాతంత్ర్య ప్రతిఘాతకులు, జాతీయ విద్రోహులు, కాంగ్రెసు విధ్వంసకారులగు కమ్యూనిస్టులు, వారి విద్యార్థి ఫెడరేషన్‌తో మనం చేతులుగలిపి పనిచేయుటం విద్రోహులను బలమొనంగుటకేయగును. మరియు కాంగ్రెస్‌నుండియే వెలురాష్ట్రాలలో కమ్యూనిస్టులు బహిష్కరింపబడుచున్న యీ సమయంలో, జాతీయభావ ప్రపూరితులమగు మనం వారితో చేతులు కలుపుటయంటే జాతీయతను బలహీనపరచుటయేయగును.

కాన విద్యార్థికాంగ్రెస్ సంఘాలు, సభ్యులు, యెక్కడా కమ్యూనిస్టు పార్టీతోగానీ, వారి విద్యార్థి ఫెడరేషన్ తదితర బురఖా సంఘాలతోగానీ యే విషయంలోనూ కలసి పనిచేయరాదని హెచ్చరించుచున్నాము"

మద్రాసు దేశీయ వైద్యకళాశాల విద్యార్థుల కోర్కెలు బలపరస్తూను, యూనివర్సిటీ సెనెట్‌లో విద్యార్థులకు ప్రాతినిధ్యం యివ్వాలనీ, కూచిపూడి కావూరు, చిలకలూరుపేట, నీరంకితాడు, సూళ్ళూరుపేట, బంట్రోతుంలలో హైస్కూల్సు పెట్టాలని, వాన పాముల, మైలవరంలో మిడిల్‌స్కూల్సును హైస్కూల్సుగా మార్చాలని, విద్యార్థి కాంగ్రెస్‌సభలపై నిషేధాలను రద్దుచేయుమని కోరుచునూ, గాంధీ-జిన్నా సంభాషణలు ఫలంప్రదంగావాలని, దేశీయ సేవాదళం ఆర్గనైజ్ చేయాలని, తీర్మానించారు. నిమ్మల దండు నారాయణరాజాగారి మరణమునకు సంతాపంతెల్పిరి.

(మరికొన్ని తీర్మానాలు వచ్చేవారం.)

—మా ప్రత్యేక విలేఖరి.

—

## యాలం ప్రకటన

రాపూరు తాలూకా మదిగేరులోచేరిన, శ్రీ వెంకటరమణ విలాస్ మైకాగని, అందుకు సంబంధించిన భూమి సర్వహక్కులున్ను,

***16—10—44*** తేదిన ఉదయం 9 ఘం॥ మొదలు నెల్లూరులో పాతపోస్టాఫీసురోడ్డు 321 నెంబరు యింటివద్ద నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టు O. S. No. 427 of 1942 రు రీవరు వల్ల యాలం వేయబడును. పాటదార్లు పాటతెంచిన వెంటనే పాటమొత్తము 1/4 వంతు కట్టవలెను. తరువాత 15 రోజులలో తతిమ్మావైకం కట్టవలెను. యితరషరత్తులు యాలం కాలమందు తెలుపబడును. సర్కారుపాట రు 3000—0—0 పాటలు రానియెడల సర్కారుపాట తగ్గించి యాలంవేయబడును.

కే. సూర్యభగవానులు,

(స్పెషల్) రీవరు.

N. D. M. O. S. No. 427/42.

## విజయదశమికి

★

మీ యల్లుళ్ళు, ఆడపడుచులు యింటికివచ్చారు. వారికి యెలాటి వస్త్రాలుపెట్టి సంతృప్తి పరచగలమా ? అనేదే మీ బెంగ. మీకు మాకు అనాదిబాంధవ్యము. మా నమ్మకము మీకు తెలుసు. మీ నాగరికత మాకు తెలుసు. ఈ సంబంధాన్ని పోగొట్టుకొనలేకనే యీ యుద్ధపు రోజుల్లోగూడా ప్రయాణాల ప్రయాసల లెక్కగొనక దేశదేశాలు తిరిగి తమకు తగినవస్త్రాల తెచ్చియుంచామని తెలుపుకొనుచున్నాము.

శ్రీ రామకృష్ణ మిల్సు,

స్వదేశీ స్టోర్సు,

ట్రంకురోడ్డు, నెల్లూరు.

## రాయిగారి రాచకీయాలు

2-వ పేజీ తరువాత

వారుకు వలసదేశాలలో, ఆదేశీయుల పెట్టుబడితోనే తమ అవసరాలకొరకు పరిశ్రమలు ప్రారంభిస్తారు. ఇలా వలసదేశాలలో పరిశ్రమలు పెంపొందినట్లయితే కొన్నాళ్ళకు వలసదేశాలు సామ్రాజ్యవాద సంకెళ్లనుండి బయటపడతాయి. "colonies" అన్నీ "decolonise" అవుతాయి అని రాయిగారు వాదిస్తున్నారు. ఈ "decolonisation thesis" వల్లె ఆయన అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ నుండి బయటకు రావలసి వచ్చింది. అంతమాత్రాన తన వాదనను వదులుకొనునంతటి "చిన్నవాడు" కాదాయన. దానిని ఈయుద్ధ పరిస్థితులకు కూడా అన్వయింపచేస్తూ, యుద్ధానంతరం సామ్రాజ్యవాదం దానంతటదే వినాశమౌతుందని అన్ని దేశాలలోని అభ్యుదయకర ప్రజాశక్తులు విజృంభిస్తాయని ఆయన విశ్వసిస్తున్నారు.

కాంగ్రెసునుండి ఆయన పూర్తిగా వేరైనాడు. కాంగ్రెసు ధనాఢ్యుల సంస్థ. సమాజములోని ఉన్నత వర్గాల ప్రయోజనములు రక్షించుటకు మాత్రమే ఆదిపూనుకుంటుంది. స్వరాజ్యమంటే ఏమిటో కాంగ్రెసుస్పష్టంగా నిర్వచించలేదు. బ్రిటిషువారు యీదేశాన్నుంచి వెళ్లిపోవాలి అని కాంగ్రెసు అంటుందిగాని, బ్రిటిషువారి నిష్క్రమణానంతరము మనదేశానికి కాంగ్రెసువారుతెచ్చే స్వరాజ్యమెలావుంటుందనేవిషయం వారేమిచెప్పడంలేదు. స్వరూపజాతీయప్రభుత్వమనగా, జాతీయపెట్టుబడిదారుల ప్రభుత్వం (NationalCopitalist Government) అనగా దేశీయఫాసిస్టు ప్రభుత్వమన్నమాట. కాపిటలిజంయొక్క అభ్యుదయకరశక్తులన్నీ క్షీణించాయి. కాపిటలిజంఅనేది ఏదేశంలోనైనా ఫాసిజంగా రూపొందవలసిందేగాని మరోలా వుండడానికి వీలులేదు. ప్రస్తుతమున్న బ్రిటిషుప్రభుత్వమే జాతీయప్రభుత్వంకన్న తక్కువ చెడ్డది. Lesser evil" అని రాయిగారు గట్టిగా వాదిస్తున్నారు.

అందువల్లనే, రాయిగారు గత ఆగస్టు విప్లవాన్ని "విప్లవప్రతీఘాత" (Counter-revolution) మన్నారు. కాంగ్రెసు నాయకులను విడుదల చేయకూడదన్నారు. కాంగ్రెసు ఫాసిస్టు సంస్థఅని ఆయన బాహాటంగా చాటుతూ "రాడికల్ డెమొక్రటిక్ పార్టీ" అనే పేరుతో ఆయన ఒక పక్షాన్ని నడుపుతున్నారు. ఉపవాస సమయంలోకూడా ఆయన గాంధీజీ విడుదలకు సమ్మతించలేదు. భారత కార్మిక సమాఖ్య (Indian federation of Labour) అనే పేరుతో ఆయన ఒక కార్మిక సంఘాన్నికూడా (ప్రభుత్వ ధనసహాయంతో) నెలకు 13 వేల రూపాయలు పుచ్చుకుంటూ) నడుపుతున్నారు.

ఈయుద్ధం విప్లవాత్మకమైన యుద్ధమని (Revolutionary war) ఆయన అభిప్రాయం. ప్రథమంలో "యాదృచ్ఛికంగా" ప్రారంభమైన యీ యుద్ధం "అంతర్జాతీయ అంతర్యుద్ధం" International civil war)గా మారినదని ఆయన నమ్మకం. ఫాసిస్టు అనుకూల ప్రతికూల శక్తుల మధ్య ప్రతి దేశంలోను గొప్ప సంఘర్షణ చాటిర్లినదట. 100కి 13 గ్గురుచేత ఎన్నుకోబడిన రాష్ట్రశాసనసభలలో, 3 గ్గురి చేత ఎన్నుకోబడిన కేంద్రశాసనసభలో, మెజారిటీ సంపాదించినంత మాత్రమున కాంగ్రెసు భారతదేశీయులలో అధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యము వహించదట. ప్రభుత్వమువారు స్వదేశరాజకీయ సంస్థలగు కాంగ్రెసు, ముస్లింలీగుల సహకారాన్ని వాంఛించడం, భారత ప్రజాస్వామికానికి (Indain democraay) ద్రోహం చెయ్యడమట. ప్రభుత్వమువారు తమకు కష్టకాలంలో అండగానిలిచిన "రాడికల్ డెమొక్రటిక్ పార్టీ" వంటివాటికి అధికారం అప్పచెప్పాలట. అది యదార్థమైన ప్రజాస్వామిక సాంప్రదాయమట. ఈవిధంగా యం. యన్. రాయిగారి వాదనా ధోరణి నడుచుచున్నది. రాయిగారి వాదంలో స్థూలిత్యాలను మనమిప్పుడు పరిశీలించవలసియున్నది. నాకు సాధ్యమైనంతవరకు ఆయనకు సమాధానాలను వచ్చేదఫా స్పష్టంగా వివరించడానికి ప్రయత్నిస్తాను.

---

## చచ్చినవారికి జీవంపోసే రష్యా డాక్టర్.

మరణించిన కొన్ని నిముషాల అనంతరం, మరణించిన వ్యక్తికి పునర్జన్మ లభింపజేయగల కొత్తరకం చికిత్సను రష్యా డాక్టర్ నిగొలిస్కీ కనిపెట్టారు. 51 ప్రయోగాలలో 12 ఫలించాయి యింతవరకు. మానవలోకము అమరలోకం కానున్నదన్నమాట:

---

గంటకు 900 మైళ్ళవేగమునవెళ్ళే కొత్తరకం విమానం ఒకదాన్ని జర్మనీ కనిపెట్టింది. "అరిపోయ్యేరు దివ్వె కళికదీప్తి"

• • •

యు. పి. రాష్ట్రీ హిందూవిద్యార్థిసభకు ఆహ్వానింపబడ్డ ఇద్దరు పత్రికా విలేఖకుల నవమానపరచినందున, అందరు విలేఖర్లు సభనే దాయికాట్ చేశారు. ఆహ్వానసంఘం లిఖితపూర్వక క్షమాపణకోరుకొన్న పిమ్మట పత్రికాప్రతినిధులు సభలోకివెళ్ళారు. నారదవంశీయుల నరాభివంచేసి బ్రతకటం అసాధ్యంగదా?

• • •

ఆగ్రాలో యు. పి. గవర్నరును బంగారుతో తూచి, దాన్ని ఆయనకు బహూకరించారు. అంటే గవర్నరుగారి వెల రు 2,20,290 లు మాత్రమే నన్నమాట!

• • •

## బట్టిపోయింది

బంగారమ్మలు, దామనవాయ, పల్లెబట్టె సుమారు 6 సం॥ వయస్సు 4 అడుగులకు లోపు యెత్తు నెలరోజులనుండి కనుపడలేదు. ఎవరికైనా తెలిస్తే జమీన్ రైతు ఆఫీసుకుగాని క్రింది అడ్రసుకుగాని దయచేసి తెలుప ప్రార్థన.

షేక్ సిలారు సాహెబు,
ఈదూరు, తోటపల్లిగూడూరుపోస్టు,
నెల్లూరు తాలూకా.

## కావలి డి. ము. కోర్టులో

వారంటు యిలాకా,

E. P. 13/44. S cs 516/1937.

వాది: D. H. S. కూనల కొండయ్య సాకిన చాకలకొండ, వుదయగిరి తాలూకా.

ప్రతివాదులు: J. D. S. (1) కొల్లూరు సుబ్బయ్య, (2) ఆ వెంకటనరసింహ్వా — సాకిన బొట్లగూడూరు, కనిగిరితాలూకా.

యీక్రిందిపట్టీ దాఖలా ప్రతివాదులతాలూకు స్థిరాస్తిని 26-10-44 తేదిన కావలికోర్టుయెదుట యాలం వేయబడును.

ఆ స్తిపట్టీ.

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు వుదయగిరి సబ్ డిస్ట్రిక్టులో చేరిన ఉదయగిరితాలూకా యర్రబల్లి గ్రామంలో ప్రతివాదుల కుటుంబముతాలూకు నె 40 రు యినాం పట్టా మెట్ట సర్వే నెం 714 రు యర్రచేను పురప్ దావరిచేను య 8-25 ట్లు శిస్తు 2-0-0 లు గల భూమిలో ప్రతివాదుల సమిష్టిన హక్కుగల సగం య 3-12½ ట్లు సర్కారుపాట రు 150-0-0.

యం. వెంకటనారాయణయ్య,
పాటదారు.

## కావలి డి. ము. కోర్టులో.

O. P. 25/1944.

పిటిషనర్లు: 1. రామచంద్రుని వెంకటరమణయ్య, 2. ఆ. వెంకటరత్నం వలిగండ్ల కా॥ కావలి.

రేణమాలగ్రామచెరువు P. W. చెరువు మరమ్మతు కంట్రాక్టరుపనికి పెండరుచే డిపాజిటుచేసి నెల్లూరు యగ్జిక్యూటివుయింజనీరుఆఫీసులో రివిన్యూ డిపాజిటుక్రిందవుండే 150-0-0 లు పిటిషనర్లు రాబట్టుకొనుటకు వారసు సర్టిఫికేటు యిప్పింపమని పిటిషనర్లు పిటిషన్ పెట్టినారు. 21-10-1944 ది వాయిదా వేయబడివున్నది.

యం. వెంకటనారాయణయ్య,
పిటిషనర్ల ప్లీడరు.

---

సర్దార్ వంగు నారాయణరాజుగారు తంజావూరు జైలులో పెన్షన్ అరుకూ అకస్మాత్తుగ గుండెఆగి మరణించారు యీ 10 తేదీన. దహన క్రియలు జరుపునిమిత్తం స్థానిక కాంగ్రెసువారికి శవమివ్వబడింది.


గూడూరులో
కాళీ స్థలం అమ్మకం
స్టేషనుకు పడమటభాగం రాపూరురోడ్డుకు దక్షిణం, కలెక్టరుఆఫీసుకు పడమట, పీరారెడ్డిపల్లెకుపోవు రోడ్డుప్రక్కన నా కాళీ స్థలం 02 అంకణములుఅమ్మదలచినాను.
వివరములకు:—
సి. సి. సుబ్బయ్య,
గూడూరు, (నెల్లూరుజిల్లా)

దుర్గలకోటా పన్నలు
6 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీలువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్డు కవరుసహా పంపుటకు రు. 1-12-0.
సర్వ కార్యములకు అభివృద్ధినిచ్చు హనుమాన్ యంత్రం రూ. 10-8-0. ప్రభావము కన్పించనియెడల డబ్బు వాపసు యివ్వగలరు.
—మేనేజరు
మల్లాప్రగడ రామారావు, తెనాలి.

ఈశ్వరన్న
రత్నపురుష లేహ్యం
బలము,యౌవనముకు
(అన్నిషాపులలోను)

మనవి
కాగితము వగయిరాలకున్నూ కొన్ని వస్తువులకున్నూ ధరలు విపరీతముగ పెరిగిపోవుటచే మా గ్రంథములకున్నూ కొన్ని మందులకున్నూ 1-8-44 తేది నుండియు ధరలను తప్పక అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.
ఇట్లు,
డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. (M.S.M.Ry.)

ఎల్లప్పుడు
సాకమ్మాస్ కాఫీ
వాడుడు
Agents: NARASIMHAM & Co., Trunk Road, NELLORE.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్మును విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నవ యౌవనము
ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డబ్బా రు. 1-0-0.
మదనమంజరిఫార్మసీ, జైనాబజారు, మదరాసు
నెల్లూరు: ఆర్యాఫార్మసీ, ట్రంకురోడ్డు.
భీమవరము: మానేపల్లి నాగేశ్వరరావు అండ్ కో.,

ఇండియన్ బెల్డోనా
(రిజిస్టర్డు)
ఇండియన్ బెల్డోనా హిందూదేశపు శక్తివంతములగు మూలికలచే చేయబడిన అద్భుతగుణముగల పలాస్త్రీ.
ఉపయోగములు.
కీళ్ళనొప్పులు, వరిబిగము, బాటీలు, అండవాతములు, రాచపుండ్లు, అడ్డకర్ర, పడిశెగడ్డలు మొదలగు అన్నిరకముల గడ్డలు, కొరుకు, మేహవ్రణములు, గవద బిళ్ళలు, పలురకముల కెప్పలు, గండమాల, పర్పాడి, పినుగకాలు, కాల్పులు, బెణుకులు, శరీరము నందేభాగముననైన వాపు, రక్తము గడ్డకట్టుట, కుక్క, ఎలుక, మొదలగు జంతువులకాట్లకు, దెబ్బలు, గాజావాట్లచే కలిగిన గాయములకు ఉపయోగించును. వారువిధము మందులతోవుండును. మూలికా ప్రయోగముచే తయారుచేయబడిన లోహ, పాషాణ, భస్మ సిందూరములు మా వద్ద దొరకును. మా క్యాటలాగు చూడుడు.
సిద్ధా ఫార్మసీ - తెనాలి.

మెషినరీ
మాకంపెనిలో వడ్లమిషనుల్కు కావలసిన అన్నివిధములయిన్ హార్డ్వేరు సామానులు, బెల్టులు, పాటరు పంపులు, పంపులు, పంపు ఫిటింగు సామానులు, క్రొక్తపి, పాతవి, సరసమయిన ధరలకు విక్రయించబడును, తెరందుహ్యాండు అయిల్ యింజనులు కూడా సప్లయి చేయబడును.
యస్. వి. కృష్ణయ్య,
మిల్లుస్టోర్సు, హార్డువేరు మిషనరీ మర్చంటు,
ట్రెజరీ బ్యాంకు యెదుట - నెల్లూరు.

నకలు మందులను
చూచి మోసపోకుడు ★
అనే కాంగ్లాయుర్వేద డాక్టరు లామోదించిన డా॥ పెంచలు నారసింహారావు
చర్మరంజన్ (రిజిస్టర్డు)
సమస్త చర్మవ్యాధులకు ఉపయోగించుడు.

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నెల్లూరు

యోగరత్నాకరము
●
ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0
(ఖర్చులు ప్రత్యేకము)
అడ్రసు:
పండిత మేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
దండువారివీధి, : : నెల్లూరు.

## నెల్లూరు పెన్నానది అనకట్ట మీద ప్రమాదం.

### 9 మంది స్త్రీలు రక్షింపబడ్డారు, ఒక స్త్రీ కొట్టుకొని పోయింది.

3 గం॥లు బ్రతికివున్నా - ఎందరు ప్రయత్నించినా ఒకామెను రక్షింపలేకపోయినారు.

—మా ప్రత్యేక విలేఖరి.

19 తేది సాయంత్రం ఏటికి నీళ్లువచ్చినవి. 7 గంటల ప్రాంతం ప్రొద్దుకూకేటప్పుడు ఏటికవతలనుండి అనకట్టమీద 10 మంది స్త్రీలు దిగినారు. అందులో 9 మంది నెల్లూరువారు. కూరలు వగయిరాలు అమ్ముకొని వస్తుండినారు. ఒకఆమె మాత్రం యినమడుగు. ముదురుకాపులు. పెన్లేటి కమలమ్మ అనే ఆమె. 9 మంది యివతల ఒడ్డుకు సమీపంలో అనకట్టమీద నడుస్తూ పడి క్రిందకు కొట్టుకొని పోయినారు. వెంటనే కళాసులు వగయిరాలుదూకి ఆ 9 మందిని రక్షించారు. ఇనమడుగు కమలమ్మ మాత్రం అనకట్ట మధ్యభాగంలో పడి క్రిందకు కొట్టుకొనిపోయి మధ్యలో ఒక గట్టుమీద చేరింది. చుట్టు నీళ్లలోతు. అందరూ చూస్తూ నిలుచున్నారు. ఇంతలో దైవికంగా మాజీ చేర్‌మెన్ ఎ. సి. సుబ్బారెడ్డిగారు కారులో వచ్చారు. వారుచూచి కారు తరిమి పడవలవాండ్లను పిలిపించి రెండు పడవలు, ఒక చిన్న తోటు నీళ్లలోకి పంపి రెండుమూడు గంటలు తంటాలుపడ్డారు. కాని అనకట్ట క్రిందిభాగంలో మధ్య ప్రదేశంలో కావడంవల్ల నీటివేగానికి పడవలు సమీపించలేక రైల్వే బ్రిడ్జివరకు కొట్టుకొని పోయినవి. కటిక చీకటి. ఎ. సి. రెడ్డిగారు లైటు అవంక పోకస్ చేసి నిలబెట్టి, పెట్రోమాక్సులైట్లుతెచ్చి ఎంత ప్రయత్నించినా లాభంలేక పోయింది. రెండుమాట్లు పడవలు ఆనమీపానకు పోయినప్పుడు అర్తనాదం వినిపించేదట. 3 వ దఫా పడవ సమీపించేటప్పటికి రాత్రి 10½ గం॥లు వుంటుంది. అప్పటికి ఆమె అరుపువేరేదు. అదిబ్బమీదగూడా అప్పటికి లోతుగా నీళ్లు వచ్చేసినవి. సాయంత్రం 7½ గం॥ల నుండి రాత్రి 10½ గం॥ల దాకా ఆ ప్రాణి ఆదీవి గడ్డమీద అల్లాడి అల్లాడి నీళ్లు హెచ్చినంతట కొట్టుకొనిపోయి వుంటుంది. అంతా చీకటికోణం; ఏమీ కనిపించలేదు. పాపం: దొరసామిఅయ్యంగార్ గూడ సాహసంతో నీళ్లల్లోదూకి యీదినారు. వారికాళ్లుగూడ రాతికి తగిలి గాయమైందేగాని ఏమీ ఉపకరించలేదు.

కొట్టుకొనిపోయిన పెన్లేటి (యిది తల్లిగారింటి పేరు. అత్తగారింటిపేరు తెలియదు) కమలమ్మగారికి 20 సం॥ వయస్సు వుంటుంది. ఈమె తన భర్తతో గూడా కోటవద్ద అందలమాలకు బంధువుల కర్మం ప్రముఖంపోయి 19 తేది మధ్యాహ్నం యినమడుగుకువచ్చింది. తనదగ్గర బంధువురాలు నెల్లూరు ఆసుపత్రిలోవున్నందున ఆమెనుచూచుటకు యినమడుగునుండి సాయంత్రం 5 గంటలకు బైలుదేరింది. ఇనమడుగుకు, తాను కొట్టుకొనిపోయిన ప్రదేశానికి సుమారు 1½ మైలు వుంటుంది. భర్త అందలమాలగ్రామంలో వున్నారు. ఒక సోదరుడు నెల్లూరు ఆసుపత్రివద్ద వుంచినారు. తక్కిన బంధువర్గం యినమడుగులోవుంది. 21 తేది సాయంత్రం వరకు శవం ఎక్కడ తేలినట్టు తెలియలేదు.

ఈ ఆపద సమయంలో ఎ. సి. సుబ్బారెడ్డి, నెల్లూరు కరణం పెగబ్రాజ వెంకట్రమణయ్య గారలు చేసిన కృషి ఎంతో శ్లాఘ్యపాత్రమైనది. దొరసామి గారి సాహసకార్యంగూడా మెచ్చుకోతగింది. కాని వీరి కృషికి తగ్గట్లు భగవంతుడు చేయూత నివ్వలేదు.




## యుద్ధ పురాణం

(మొదటిపేజి తరువాయి)

ద్వీపమును. మార్షల్ సమూహమందలి బ్రిక్కు-ద్వీపమును, పాగా సమూహమందున్న మి నా దో, పెలిలిన్ ద్వీపములను, సిబా, నెగరో, పానే ద్వీపములను మిత్రరాజ్యములు రాలుక్రమముగ నక్రమించినవి. పలావు ద్వీపమునందును, పెలిలైన్సు ద్వీప సమూహమునందలి హాల్మహిరా ద్వీపమునందును మొలాకా సమూహమునందలి మారోతే ద్వీపమందును మిత్రసైన్యములు దిగి యుద్ధముచేయుచున్నవి.

### ఇతరయుద్ధ విషయములు

ఈనెల 12 వ తేదినుండి ఇంగ్లండుపై వాయువ్య మునుండు విధ్వంసములగు పిరాయములచేత పేరంగి గుండ్లను జర్మనులు కలేపారిందునుండి కురిపించుచున్నారు. ఈసుర్య ఇంగ్లండుమీదికి చెక్కులడు లుల రాలేదు. వాటమ్మకడుపుమాద సుమారు 16 వ తేది నుండి చెక్కుల బాంబులు ఇంగ్లండుమీదికి వచ్చుచున్నవి.

Printer, Publisher, & Editor: N, V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore (S.I.)